ఉండూరు గ్రామం, ADB రోడ్‌కు దగ్గరలో సిమెంట్ రోడ్, ఎలక్ట్రిసిటీ సౌకర్యాలతో వెంటనే ఇల్లు కట్టుకొనుటకు వీలుగా ఉన్న 386.6 చ॥గ॥ (40x87) వెస్ట్ ఫేసింగ్ స్థలం అమ్మకం. సెల్: 98494 31481.

VEDANGO

Layouts
Airport Road
రాజమండ్రి
విమానాశ్రయానికి అతి చేరువలో వెంటనే ఇల్లు కట్టుకోవడానికి అద్భుతమైన సౌకర్యాలను అందిస్తుంది మీ వేదాంగో లేఅవుట్స్
✓ Electricity
✓ All Black Top Roads
✓ Compound Wall
✓ Well Planned Drainage
Contact
95150 53171
0883-2433334

విజయనగరం రామనారాయణం గుడి 200" బైపాస్‌రోడ్డుకు, అతిదగ్గరలో వుడా ప్లాట్స్ బ్యాంక్ లోన్ సదుపాయంతో 90 గ॥ 240 గ॥ వరకు అమ్మకానికి కలవు. ✆ 9247493949.

రాజమండ్రి, వీరభద్రపురం, ఇన్‌కంటాక్స్ ఆఫీస్ వెనుక వీధిలో "సత్యవాణి రెసిడెన్సీ" నందు రెడీ టు ఆక్యుపెన్సీగా గల E/W 1500 Sft.తో 3 BHK ఫ్లాట్స్ అమ్మకానికి కలవు. బ్యాంక్ లోన్ ఫెసిలిటీ కలదు. (హిందువులకు మాత్రమే). సెల్: 99894 99028.

రాజమహేంద్రవరం-హుకుంపేట హైవే, ఈనాడు ప్రెస్ దగ్గర గల డి.ఎస్.ఆర్.నగర్‌లో 282 చ॥గ॥లు W/F ఇంటి స్థలం అమ్మబడును. సం॥ 77999 22611.

రాజమండ్రి, NH-16(5), పోలీస్ ట్రైనింగ్ సెంటర్ వెనుక, తారకరామానగర్‌నందు 440 చ॥గ॥ల స్థలం N/F 62x64. సెల్: 90322 17852.

సాయి బృందావనం మెగా టౌన్‌షిప్

Gateway of Grand Living
నడకుదురు హైవే రోడ్డుకు చేర్చి సాయిబాబా గుడి వద్ద
• కాకినాడ సిటీకి 3 కి.మీ.
• అప్‌కమింగ్ 216 హైవే రోడ్డుకు 1/2 కి.మీ.
• 40' అడుగుల బి.టి. రోడ్డు
• ఓపెన్ ఎయిర్ థియేటర్
• ఓపెన్ ఆడిటోరియం
• కాంక్రీట్ డ్రైనేజ్ • ప్లాట్ ఫామ్స్
• ల్యాండ్ స్కేప్ గార్డెన్
• చిల్డ్రన్ ప్లే గ్రౌండ్ • వాకింగ్ ట్రాక్
• ఎలక్ట్రిసిటీ • స్వీట్ గ్రౌండ్ వాటర్
శ్రీ షిరిడి సాయి హౌసింగ్స్
సాయి బృందావనం టౌన్‌షిప్, నడకుదురు
95531 81181, 88867 58181
www.ssshousings.com

కాకినాడ, సర్పవరంలో ఇండస్ట్రియల్ స్థలములు అమ్మకమునకు కలవు. ఒక్కొక్కటి 1100 చ॥గ॥లు. Cont: 98483 76532.

రామచంద్రపురం సోమేశ్వరం ఎస్సార్ పెట్రోల్‌బంకు ప్రక్కన మూడు బిట్లు వేలసి A.C 1.22 సెంట్లు @ 27.50 లక్షలు సంప్ర: ✆ 84990 51117, 70130 74801.

హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలలో ఎక్కడ ప్లాట్లు ఉన్నా కబ్జాల నుండి పరిరక్షించబడును. మరియు కొనబడును. లైఫ్‌లైన్ ✆ 99661 97111.

కాకినాడలో APSP ఎదురుగా 2KM లోపల DTCP అప్రూవల్‌తో 120 చ॥గ॥ 14 లక్షల 40 వేలకే & కిరణ్ కంటి ఆసుపత్రి నుండి 2KMలో పెనుమర్తి దగ్గర వెంటనే ఇళ్లు కట్టుకొనుటకు ఇళ్ల పక్కన 100 చ॥గ॥లు 10 లక్షలకే కలవు (100, 200 చ॥గ॥ కలవు). రాజమండ్రి, దివాన్‌చెరువు నుండి 4KMలో పాలచర్లదగ్గర 75 చ॥గ॥లు 2 లక్షల 50 వేలకే అమ్మకం. Con: శ్రీ ధరణి రియల్ ఎస్టేట్, ఆంధ్రా శబరిమలై ఫైర్నాన్, డాక్టరేట్ కుసుమంచి శ్రీనివాసరావు, లాలాచెరువు, రాజమండ్రి. సెల్: 93979 25007.

రాజమండ్రి కొంతమూరు కళ్యాణ్‌నగర్ శ్రీ వల్లభ వినాయకుని గుడి వద్ద పడమర రోడ్డు గల 300 చ॥గ॥ స్థలం అమ్మకం. ✆ 96763 66695.

రాజమండ్రి ఎయిర్‌పోర్ట్ రోడ్ SB వెంచర్స్ వారి ఎయిర్‌పోర్ట్ సిటీనందు రోడ్ కి దగ్గరలో ఫేస్-1, నార్త్, ఈస్ట్ కార్నర్ ప్లాట్ 613 చ॥గ॥ స్థలం అమ్మకం. ✆ 97038 79999.

రాజమండ్రి, కవలగొయ్యి వెంకటేశ్‌నగర్‌లో 42x60 కొలతలు, 33 అడుగుల రోడ్డుతో 280 చ॥గ॥ S/F స్థలం అమ్మకం. సంప్ర: 96528 55559, 96528 44449.

స్వర్ణభూమి హౌసింగ్ ఆదిత్యనగర్ 1 & 2, ప్రకృతి నివాస్ వెంచర్లలో మెయిన్‌రోడ్ ఫేసింగ్ ప్లాట్స్ అనుకూలమైన ధరలలో Kkd to Rjy ADB రోడ్‌లో. సైట్ విజిట్కై సెల్: 70136 94484.

RJY, బెస్ట్‌ప్రైస్ వెనుక, కవలగొయ్యి రోడ్‌లో 250 చ॥గ॥ S/F స్థలం అమ్మకమునకు కలదు. గజం: 6500/-, (నో బ్రోకర్స్). Cont: 80992 27171.

కాకినాడ, గంగనాపల్లి SKS లేఅవుట్ వెనుక DTCP అప్రూవ్డ్ లేఅవుట్ 40 అ॥ రోడ్ E/Fలో 201 చ॥గ॥ (33x55) స్థలం అమ్మకం. (నో బ్రోకర్స్). ✆ 95533 21860.

రాజానగరం-రామస్వామిపేట ADB రోడ్డుకు చేర్చి మా DTCP లేఅవుట్‌నందు చ॥గ॥ కేవలం 5,999/-లకే మరియు పల్లకడియంలో DTCP లేఅవుట్ చ॥గజము 3,699/-లకే, ఇన్‌స్టాల్‌మెంట్ సదుపాయముతో అమ్మబడును. సంప్ర॥ ✆ 80747 36018, 72880 64399.

కాకినాడ, రమణయ్యపేట శ్రీసత్యంగ్ కోటేశ్వరరావు గోశాల ప్రక్కన 173 చ॥గ॥ W/F స్థలము అమ్మబడును. ✆ 92906 55773.

కాకినాడ దగ్గర, పెనుమర్తి, శ్రీ కిరణ్ కంటి హాస్పిటల్ ఎదురుగా 200 చ॥గ॥ S/F, 305 చ॥గ॥ S/W కార్నర్ స్థలం అమ్మబడును. ✆ 77290 12222.

కాకినాడ దగ్గర పాముగుంట 220 చ॥గ॥, S/F & 340 చ॥గ॥ E/F DTCP లేఅవుట్ స్థలం అమ్మబడును. సెల్: 88850 11325.

చిత్రాడ పద్మావతి ఆయిల్ & ఫ్లోర్ మిల్ ఎదురు వీధిలో 465 చ॥గ॥ South/West కార్నర్ స్థలం అమ్మబడును. ✆ 87905 21066.

200 మరియు 300 చ॥గ॥ DTCP లేఅవుట్ 40 feet రోడ్డు, ఖాళీ స్థలములు అమ్మబడును. వైభవ్ టౌన్‌షిప్, నామవరం హైవే పైన, (పాయకరావుపేటకు 2 Km దగ్గరలో). ✆ 99895 32382.

కాకినాడ, జగన్నాథపురం, కొవ్వూరు రోడ్‌లో అంతెనరేవు వద్ద పప్పుల మిల్లుకు చేర్చి 890 చ॥గ॥ల స్థలం అమ్మకమునకు కలదు. Contact Cell: 98482 26325.

కమర్షియల్ స్థలం అమ్మకమునకు కలదు

DTCP అప్రూవ్డ్ లేఅవుట్ నందు కాకినాడ - రామచంద్రపురం 100 ft హైవే రోడ్‌కు చేర్చి NH 216 బైపాస్‌రోడ్ జంక్షన్‌కు 2 KM దూరంలో పెనుగుదురు వద్ద రోడ్ ఫేసింగ్ స్థలం 260 చ॥గజముల నుండి 2,000 చ॥గజముల వరకు విడివిడిగా గాని, మొత్తముగా గాని అమ్మకమునకు కలదు. షోరూమ్స్, షాపింగ్‌మాల్స్ వంటి వాటికి అనుకూలం
Cont :
95531 81181
88867 58181

రాజమండ్రి దగ్గరలో తొర్రేడు కలువ కాలేజ్ పక్కన 1156 గ॥ స్థలం మరియు రఘుదేవపురంలో 52 సెంట్లు భూమి అమ్మకము. Contact సెల్: 99855 74879.

RJY, కాతేరు, రావుగారి బిల్డింగ్స్ దగ్గర E/F, 100 చ॥గ॥లు (26x35) స్థలం అమ్మకానికి కలదు. Contact సెల్: 92484 45529, 70135 22132.

RJY, విద్యుత్‌కాలనీకి ఆనుకుని ఉన్న బర్మాకాలనీ మొదటి వీధినందు 23x44 1/2 = 115 చ॥గ॥ స్థలం అమ్మకమునకు కలదు. ✆ 93912 85313. 90005 57284.


కాకినాడ - వలసపాకల మెయిన్‌రోడ్‌కు దగ్గరలో వీర్రాజు గారి హాస్పిటల్ వీధిలో ఈస్ట్/ నార్త్ కార్నర్ గల ఇల్లు అమ్మబడును. Cont. Cell: 95732 61819.

రాజమండ్రి, H.B.కాలనీ, 500 బస్టాండ్ దగ్గరలో LIG Site 134 S.Yds, S/F అమ్మకమునకు కలదు. (No Brokers), @ 77990 20333.

LEASE/RENT

RJY, దివాన్‌చెరువు కొత్త హైవేకి చేర్చి దాబాలకు గాని, గొడౌన్లకు గాని అనుకూలంగా ఉన్న షెడ్స్ వాటర్, కరెంట్ సౌకర్యాలతో లీజుకు కలవు. Cell: 99496 65045.

లాంగ్‌లీజుకు రాజమండ్రిలో మంచి సెంటరు దానవాయిపేటనందు అధునాతనముగా ఆఫీసులకు, పేరుగల వ్యాపార సంస్థలకు, బ్యాంకులకు, గవర్నమెంట్ సంస్థలు మొదలైన వాటికి అనువుగా కావలసినట్లు నిర్మించి ఇచ్చుటకు ఓనరు (ఇంటి యజమాని) ఆ సంస్థల నుండి ఆఫర్ కోరుతున్నారు. సంప్రదించండి, Cell: 98482 56886, 98481 59091.



రాజమండ్రి, ఆర్యాపురం నన్నయ్య హైస్కూల్ ప్రక్కన, ఆంజనేయ స్వామి నందు 1st ఫ్లోర్‌లో 1050 Sft గల 2 B/R ఫ్లాట్ అద్దెకు ఇవ్వబడును. ✆ 80081 31118, 98660 83469.

కాకినాడ, మధురానగర్ గోకులం దగ్గర 2 BHK, డైనింగ్ హాలు మరియు కార్ పార్కింగ్ అన్ని సౌకర్యాలతో అద్దెకు కలదు. Cont: 94921 60776.

RJY, A.V.అప్పారావురోడ్, Opp. నెతాజీ స్కూల్, బాబానగర్, శ్రీ వెంకటేశ్వర హైట్స్, 3rd ఫ్లోర్, 2 BHK, లిఫ్ట్, కార్ పార్కింగ్, అన్ని వసతులతో అద్దెకు కలదు. ✆ 86392 47492.

2 అంతస్తుల భవనం, శృంగారపాడు వద్ద అద్దెకు కలదు. క్రింద 3 BHK అద్దె 5,000/- వివరాలకు సంప్రదించండి. ✆ 9030022286.

3BHK 1st ఫ్లోర్ ఈశాన్యం ఇల్లు కార్ పార్కింగ్‌తో కొంతమూరు పోస్ట్ ఆఫీస్ దగ్గర. ఓన్లీ డీసెంట్ ఫ్యామిలీస్ కాంటాక్ట్: 9493779596.

కాకినాడ, వెంకటనగర్ శిరంగువారి వీధి, కనకదుర్గమ్మ గుడి ఎదురుసందు E/F, 2BHK ఇండివిడ్యువల్ హౌస్ (గ్రూప్‌హౌస్). అన్ని వసతులతో అద్దెకు కలదు. సెల్: 95424 93601.

కాకినాడ, రమణయ్యపేట పశువుల ఆసుపత్రి వెనుక సుందరసూర్య అపార్ట్‌మెంట్‌నందు E/F 2 BHK ఫ్లాట్ అద్దెకు కలదు. సెల్: 94935 90513, 92465 60492.

రాజమండ్రి హైటెంపుడి పిడింగొయ్యి రోడ్‌లో అగ్రిగోల్డ్ వెంచర్‌లో ఫ్లాట్ నెం.105, 2 BHK ఇండివిడ్యువల్ బిల్డింగ్ అన్ని సదుపాయాలతో అద్దెకు కలదు. ఇంటర్నేషనల్ స్కూల్ సమీపములో. ✆ 99496 07767, 99590 85019.

రాజమండ్రి, A.V.A.రోడ్, శ్రీనివాస గార్డెన్స్ నందు E/F 1600 Sft. గల 3 BHK హౌస్ 1st ఫ్లోర్‌లో కార్ పార్కింగ్‌తో అద్దెకు కలదు. సెల్: 98480 95777.

కాకినాడ, గాంధీనగర్ పార్క్ దగ్గర W/Fలో 3 BHK ఫ్లాట్ మరియు జగన్నాధపురం ఫ్లాస్ ఏరియాలో W/Fలో 3 BHK ఫ్లాట్ అన్ని సౌకర్యాలతో అద్దెకు కలదు. Cont: 94405 24182, 80747 33618.

రాజమండ్రి నగరంలో బ్రిడ్జికౌంటి గేటెడ్ కమ్యూనిటీలో సకల సదుపాయములతో E/F డూప్లెక్స్ విల్లా ఫ్యామిలీకి లేదా గెస్ట్‌హౌస్‌కు అద్దెకు కలదు. Cont: 99488 57361.

కాకినాడ శ్రీనివాస కన్యకాపరమేశ్వరి కళ్యాణ మండపం ఎదురుగా వీధి, మర్లవారి సందు, రాజాది స్ట్రీట్ వద్ద 3 BHK న్యూ ఇండివిడ్యువల్ హౌస్ అద్దెకు కలదు. (Only Vyshas). ✆ 93968 99536, 0884 2362432.

COMMERCIAL

RJY, దేవిచౌక్, అల్లూరి సీతారామరాజు బొమ్మ దగ్గర గ్రౌండ్ (1250), Ist (1250 Sftలు) షాపులకు అద్దెకు ఇవ్వబడును. ✆ 99121 11104, 91779 12226.

కాకినాడ, డెయిరీఫామ్ సెంటర్, సంజయ్‌నగర్, ఫోర్ట్ స్టేషన్ రోడ్, రోడ్డుకు చేర్చి E/Fలో 3 ఫ్లోర్స్ బిల్డింగ్ 3000 Sft (Each Floor) బ్యాంక్స్, ఆఫీసులకు, షిప్పింగ్ కంపెనీలకు అద్దెకు కలదు. ✆ 91827 55480, 83672 62626.

కమర్షియల్ ఫ్లోర్ అద్దెకు

రాజమండ్రి, AVA రోడ్, J.N. రోడ్, పాత సోమాలమ్మ గుడి రోడ్, శ్యామలానగర్ లో 5 రోడ్లు గల రామాలయం జంక్షన్‌లో 80 అ॥ల రోడ్డు ఫేసింగ్ బిల్డింగ్‌లో 3rd ఫ్లోర్‌లో 4,200 sft. లిఫ్ట్, పార్కింగ్, 50 KVA కరెంటుతో సహా కమర్షియల్‌గా వినియోగించుటకు రెడీగా అద్దెకు కలదు.
వివరములకు
83339 59210

రాజమండ్రి, గోకవరం బస్‌స్టాండ్ వెనుక 2nd & 3rd ఫ్లోర్ ఒక్కొక్కటి 3500 Sft. బ్యాంకులు, ఆఫీసులు, హాస్టల్స్, కోచింగ్ సెంటర్లకు అనువైనది అద్దెకు కలదు. ✆ 97042 12244.

కమర్షియల్ బిల్డింగ్ కట్టించి అద్దెకు ఇవ్వబడును

రాజమండ్రి J.N. రోడ్డుకి దగ్గర తిలక్ రోడ్డులో 80 అ॥ లకు ఆనుకొని తూర్పు రోడ్డు ఫేసింగ్ 100 అ॥ ఎత్తు ఉత్తరం, దక్షిణం 30 అ॥ ల రోడ్లు (3రోడ్లు) గల 1300చ॥గ॥ (100'x116') స్థలంలో సుమారు 32,000 sft. 5 ఫ్లోర్స్‌లో ఫ్లోర్ వైజ్ గా గాని, ఏకమొత్తంగా గాని కమర్షియల్‌గా కట్టించి అద్దెకు కలదు. మరియు రాజమండ్రి RTC కాంప్లెక్స్ రోడ్ లో (పాతసోమాలమ్మ గుడి, వెంకటేశ్వర హోల్‌సేల్ మార్కెట్ మరియు రిలయన్స్ బంకు దగ్గర) ఉత్తరం 100 అ॥ రోడ్ ఆనుకొని 64 అ॥ రోడ్డు ఫేసింగ్ తూర్పు 30 అ॥ రోడ్డు ఆనుకొని 155 అ॥ ఫేసింగ్ రెండు రోడ్లులు కలిగిన సుమారు 1100చ॥గ॥ స్థలంలో సుమారు 23000 sft. లో 5 ఫ్లోర్స్ బిల్డింగ్ ఫ్లోర్ వైజ్ గా గాని, ఏకమొత్తంగా గాని కమర్షియల్ గా కట్టించి అద్దెకు ఇవ్వబడును.
సంప్రదించవలసిన సెల్ నెంబరు:
94927 80056
సమయం: 10.00 a.m to 5.00 p.m

కాకినాడ, R.T.O. ఆఫీసు దగ్గర, సురేష్‌నగర్ రోడ్ నెం.2, చంద్ర గోవిందరాజులు వీధి కార్నర్‌లో మెయిన్‌రోడ్ ఫేసింగ్ కింద 4 షాపులు, 18 రూమ్స్ హాలు గల బిల్డింగ్ స్కూల్ హాస్టల్‌కి, కాలేజ్ హాస్టల్‌కి అద్దెకు ఇవ్వబడును. ✆ 94411 70620, 94934 84999.

కాకినాడ, ఓల్డ్‌గైగోలుపాడులో రామాలయం దగ్గర G+2 డూప్లెక్స్ హౌస్ 2400 Sft, ఆఫీసులకు మరియు గెస్ట్‌హౌస్‌లకు అద్దెకు కలదు. @ 91001 21227, 96762 37963.

రాజమండ్రి, తిలక్‌రోడ్ సాయిబాబా గుడి ప్రక్కన 2 B/R, W/F Flats ఆఫీసులకు/ రెసిడెన్స్‌కు అద్దెకు కలవు. Cont. Cell: 98665 58999, 99486 89711.

RJY, తిలక్‌రోడ్‌లో 287 చ॥గ॥లలో గల ఇండివిడ్యువల్ బిల్డింగ్ కమర్షియల్ అవసరాలకు అద్దెకు ఇవ్వబడును. సం॥ 93942 11105.

1000 Sft. A/C హాలు మరియు 4000 Sft. హాలు ఆఫీస్, బ్యాంక్, హాస్టల్, క్రిస్టియన్ మీటింగ్‌లకు సంప్ర॥ A.C.గార్డెన్స్, మెయిన్‌రోడ్, Rjy, ✆ 95531 66666.

రాజమండ్రి, గూడ్స్ గేట్ డౌన్ గోకుల్ వీధి, D.No.4-6-40లో రోడ్ ఫేసింగ్ E/F బిల్డింగ్‌లో గ్రౌండ్ ఫ్లోర్ 2,000 Sft కమర్షియల్‌గా అద్దెకు కలదు. Cont: 99498 59470.

కాకినాడ, RTO ఆఫీసు జంక్షన్ నుండి NFCL రోడ్‌కు చేర్చి ఉన్న S/W కార్నర్ 2 అంతస్తులు (3200 Sft) బిల్డింగ్ ఆఫీసులకు, కమర్షియల్ పర్పస్ అద్దెకు ఇవ్వబడును. ✆ 98481 66668.

SECONDS SALE



ప్రవల్లిక పాతఫర్నిచర్ అన్నిరకాల మంచాలు, దివాన్‌కాట్స్, డ్రెస్సింగ్, డైనింగ్ టేబుల్స్, చెక్కబీరువాలు, AC, వాషింగ్‌మెషిన్స్ అమ్మబడును / కొనబడును. రాజమండ్రి Cell: 94905 33983.

శ్రీసాయి ఫర్నిచర్ & హోమ్‌నీడ్స్, పాత ఫర్నిచర్ & కొత్త ఫర్నిచర్ 50% డిస్కౌంట్‌తో అమ్మకం. పాత ఫర్నిచర్ కొనబడును. Opp: SBI, కాకినాడ, ✆ 98496 34469, 73964 94444.

పాత ఫర్నిచర్, T.V., ఫ్రిజ్, బీరువాలు, మంచాలు, సోఫాసెట్స్, వరస్ గ్రిల్స్, బ్యాటరీలు, ఇన్వర్టర్స్ ఏ వస్తువైనా కొన/అమ్మబడును సంప్ర: రవితేజ, రాజమండ్రి. 94403 72892, కోరుకొండ: 94910 75404.

JOBS



COMPUTER OPERATOR, Qly: Degree & Computer knowledge. Service Technicians. I.T.I. / Diploma Electronics. Any Experience Printer, CC TV, Cash Counting Mechines, RJY - 94401 76716.

Accountants, Store Keepers B.Com. qualified. Srujana Milk Dairy, Pittalavani Cheruvu, Morampudi, Rjy, Cell: 92484 44053.

Amazin-G Opportunity. Wanted Immediately Business Development Executives with 1-2yrs of Exp to work on E-Commerce. Good Communication Skills, 2 Wheeler & Smartphone are must. Sal: 15,000+ Incentives. connect@countonservices.com. Cont. Cell: 8095171110.

Wanted Senior Medical Rep Commission Base 27%, HQ Rajahmundry. maxiglowhealthcare@gmail.com Cont. Cell: 9490330009

Need English Language Trainers to work in Amalapuram. English Fluency is a must. Sal: 10K-12K. Cont: 9603166779.

WANTED (1) Computer faculty for Classes 3 to 9. Qlf: Computer Graduate with knowledge in DTP and with English fluency. (2) Graduate in Physical Education (PET) with English fluency. Salary: Negotiable Walk in interview on 21-08-2017 (Monday) between 9-30 to 4-00 pm. New Century School, Opp: JNTUK, LB Nagar, Kakinada. ✆ 96668 28690, 0884-2350599.

WANTED TEACHERS Male & Female English/ Maths for 1st to 7th Class. Qul: B.Ed, Surya (E.M.) School, Sambamurthy Nagar, Road-1, Kakinada. ✆ 98497 56852.

Wanted Architectural Assistant for Architects Office at Rjy. Qualification Dip. in Architecture or Civil. Cont: 98480 68480.

WANTED CIVIL & Mechanical Engineers for Reputed Company. Min. Experience 5 Years. ✆ 99129 19989, 80086 23777, 97048 56666.

Wanted Managers with Experience in Recoveries for Banks. Mail: kishoregopalss@gmail.com ✆ 90306 20000 (10 to 6 pm).

A MULTIBRAND Consumer Electronics Service Centre, Rajahmundry Required: Receptionist (M/F), Telecallers (M/F) Qul: any Degree with Computer knowledge. Min. Experience 2-3 Years. Interviews on 20-8-17 at 9 am to 2 pm. Cont: Sri Siddhi Vinayaka Electronics, Opp: Syndicate Bank, SBI Street, Near Sai Krishna Theatre, Innispeta, Rajahmundry. ✆ 94946 49977, 98483 76695.

MBA, B.Ed., Degree, Inter, Bouncing Ball Attitude, Salary, Incentive, Network Leaders. Contact: 77300 66499.

WE REQUIRE Store Incharge (MBA Qualification) 2 Senior Accountants. Good Experience & Good Salary. Jain Silk Palace, Nr. Apollo, Main Road, Kkd.

WANTED COMPUTER Operator (M) Qua: B.Com, Age: Below 30 yrs, Tally ERP 9 & M.S. Office. 2) Lab Chemist Qua: B.Sc. Chemistry (M), Below 30 years, Work Experience in Food Industry. Dowlaiswaram, Rjy. ✆ 93474 29528.

Eurth Tech Tronics Company Requires (Fresher & Experienced) Marketing & Sales Executives. Qly: MBA/ Any Degree. ✆ 97034 55550.

WANTED MATRONS and Wardens. Light of Love Children Home, NASA, Tuni. Cell: 97012 41111.

Part / Full Time Job Works available for details. Contact Cell: 79958 24166, 83090 94938.

WANTED COMPUTER Faculty with any Degree in Pithapuram branch. Salary: 5,000 - 8,000/- Contact: 99480 24645, 90303 41414.

WANTED TEACHER Males & Female Science & Social for Higher Classes, Qlf: B.Ed, The Mothers Modern School, Temple Street, Kakinada. ✆ 86392 35464.

Wanted Parttime Physiotherapist for a special School in Kakinada. Contact Cell: 98480 43143.

LADY TEACHERS to teach Higher Classes for Hindi & Social Subjects Immediately. Cont: Sri Sobha E.M. School, Danavaipeta, Rjy. ✆ 98483 65128 & 83414 02060.

EXPERIENCED LADY Teachers to teach Maths, PS High School & Primary all subjects. Sadhana School, Kakinada. ✆ 98482 26333.

MORE CLASSIFIEDS ON PAGE NO. 15

చలనచిత్రాలు **తిరుమల** - దర్శకుడు, **వీర్‌కమల్**- నిన్నుకోరి, **ఆనంద్**- లై, **అంజని** - నక్షత్రం, **సంగీత్**- నేనే రాజు నేనే మంత్రి, **గీత్**- ఆనబెల్, **దేవీస్క్రీన్ 1**- నేనే రాజు నేనే మంత్రి, **దేవీస్క్రీన్ 2**- ఫిదా, **దేవీస్క్రీన్ 3**- గౌతమ్‌నంద, **శ్రీప్రియ**- ఆనందోబ్రహ్మ, **పద్మప్రియ** - జయ జానకి నాయక, **సిఅండ్‌సి 1**- జయ జానకి నాయక, **సిఅండ్‌సి 2**- ఆనందోబ్రహ్మ, **లక్ష్మి** - ఆనబల్, **మయూరి** - దర్శకుడు, **సత్యగౌరి** - పెర్‌ఫ్యూమ్ గర్ల్.

కాకినాడ నగరం

భగీరథులై కదలాలి...

గంగను గడపకు తేవాలి

నగరంలో ప్రస్తుతం ఉన్న వాటికంటే 2018-19 నాటికి 75 వేల కొళాయి కనెక్షన్లకు పెంచాలన్నది లక్ష్యం... అమృత్ పథకం కింద ప్రతీ ఇంటికి కొళాయి కనెక్షన్ మంజూరు చేయాలి... తెల్లరేషన్ కార్డు పేదలకు రూ.200లకే తాగునీటి కొళాయి కనెక్షన్ ఇవ్వాలి. ఇలా మంజూరు చేస్తే నగర పాలక సంస్థ ఆదాయం పెరగటంతో పాటు అందరికీ తాగునీటి సదుపాయం కల్పించినట్లవుతుంది. ఇవన్నీ జరగాలంటే ఏపీఎండీపీ పథకం అందుబాటులోకి రావాలి.

– న్యూస్‌టుడే, కాకినాడ నగరం

ఇలా చేస్తే నగరానికి 24×7 నీటి సరఫరా

ఇవీ లెక్కలు

- ప్రస్తుత నగర జనాభా : 3.25లక్షలు
- కుటుంబాలు : 90వేలు
- నగరంలో వార్డులు : 50
- కొళాయి కనెక్షన్లు : 37వేలు

కాకినాడ నగర ప్రజలకు పూర్తిస్థాయిలో రక్షిత తాగునీరందించేందుకు 2012లో ఏపీఎండీపీ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసింది. 2041 సంవత్సరం నాటి అవసరాలకు అనుగుణంగా నగరవాసులకు 24 గంటలూ తాగునీరు అందించేందుకు ఉద్దేశించి దీన్ని మంజూరు చేశారు. ఈ పనులకు 2013 జూన్ 23న అప్పటి సీఎం కిరణ్‌కుమార్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. రూ.186 కోట్ల అంచనా వ్యయంతో మంజూరైన ఈ పథకం అందుబాటులోకి తెవడానికి అధికారులు కృషి చేస్తున్నారు. ఇది అందుబాటులోకి వస్తే నగరంలో నీటి గలగలలే.



ఏపీఎండీపీ తాగునీటి ప్రాజెక్టులో భాగంగా భాస్కరనగర్‌లో నిర్మాణం పూర్తయిన ఓవర్ హెడ్ ట్యాంకులు

ఈ ఇబ్బందులు తీరితే...

బుడంపేట, జగన్నాథపురంలో ఓవర్ హెడ్ ట్యాంకుల నిర్మాణం ఇంకా అసంపూర్తిగానే ఉంది.

ప్రధానంగా పైపులైన్ల నిర్మాణానికి సంబంధించి ఇంకా అనేకచోట్ల అనుసంధానం జరగలేదు. అరట్లకట్ట, సామర్లకోట సమ్మర్ స్టోరేజీ ట్యాంకుల నుంచి కాకినాడకు పైపులైన్ల నిర్మాణాన్ని పూర్తిచేశారు. అరట్లకట్ట నుంచి విక్టోరియా వాటర్ వర్క్సు వరకూ, సామర్లకోట సాంబమూర్తి రిజర్వాయర్ నుంచి ఆర్ఆర్ నగర్ వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంటు వరకూ పైపులైన్ల నిర్మాణాన్ని పూర్తిచేశారు.

చెరువు నిర్మాణమే ప్రధానం

ఈ పథకంలో వేసవి నిల్వనీటి చెరువు (సమ్మర్ స్టోరేజీ ట్యాంకు) నిర్మాణం ప్రధానమైంది. ఇందుకోసం తిమ్మాపురం గ్రామ పరిధిలో ఆవ చెరువు భూమిని సేకరించాలని నిర్ణయించారు. 136 ఎకరాలను సేకరించాల్సి ఉంది. ఇందుకు నగర పాలక సంస్థ రెవెన్యూ విభాగానికి రూ.9 కోట్ల నిధులు కూడా చెల్లించింది. ఈ భూమిని సేకరించి నిల్వ నీటి చెరువును నిర్మిస్తేనే పథకం ఉపయోగపడుతుంది. ఆవ భూములను తాగు నీటి పథకానికి ఇచ్చేందుకు అక్కడి రైతులు ఒప్పుకోవడం లేదు. ఇటీవల కలెక్టరు కార్తికేయ మిశ్రా నగర పాలక సంస్థ అధికారులతో నిర్వహించిన సమీక్షలో ఆవ భూముల సేకరణ అంశం ప్రస్తావనకు వచ్చింది. దాంతో ఆయన అవసరమైన పండూరు చెరువులో గల భూమిని సమ్మర్ స్టోరేజీ ట్యాంకు నిర్మాణానికి సేకరించి పథకాన్ని వినియోగంలోకి తేవాలని ఆదేశించారు.

ప్రస్తుతం అరట్లకట్ట రిజర్వాయరు సామర్థ్యం 28 ఎంఎల్‌డీలు, సామర్లకోట రిజర్వాయరు సామర్థ్యం 16 ఎంఎల్‌డీలు. ఈ రెండు ట్యాంకులను ఏకధాటిగా ఉపయోగించి నగర ప్రజలకు తాగునీరు సరఫరా చేయాలంటే 40 రోజులకు మించి చేయలేదు. వేసవిలో రెండు నెలలపాటు కాలువలు మూసివేస్తారు. దాంతో వేసవిలో ఈ రెండు ట్యాంకుల ద్వారా పూర్తిస్థాయిలో తాగునీరందించలేకపోతున్నారు.

ఏపీఎండీపీ తాగునీటి ప్రాజెక్టులో ఆర్ఆర్ నగర్‌లో 48 ఎంఎల్‌డీల నీటి శుద్ధికి వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంటును నిర్మించారు. అదికూడా పూర్తిస్థాయిలో ఉపయోగపడాలంటే సమ్మర్ స్టోరేజ్ ట్యాంకును నిర్మించాల్సిందే.

ప్రస్తుతం ఇదీ పరిస్థితి

నగరంలో 37,620 తాగునీటి కొళాయిలున్నాయి. వీటి ద్వారా 45ఎంఎల్‌డీల నీటిని సరఫరా చేస్తున్నారు. నగరపాలక సంస్థకు చెందిన నాలుగు ట్యాంకర్లు, మరో 8 ప్రైవేటు ట్యాంకర్ల ద్వారా మారుమూల ప్రాంతాలకు తాగునీటిని సరఫరా చేస్తున్నారు. ఉదయం 2 గంటలు... సాయంత్రం గంటన్నరపాటు తాగునీటిని విడుదల చేస్తున్నారు.

వాస్తవానికి ఒక కుటుంబానికి రోజుకు 135 లీటర్ల నీటిని సరఫరా చేయాల్సిఉంది. ప్రస్తుతం 90 లీటర్లు మాత్రమే అందిస్తున్నారు.

నీటి పన్ను ద్వారా నగరపాలక సంస్థకు ఏటా రూ.8 కోట్లు మాత్రమే ఆదాయం వస్తోంది. ఖర్చు మాత్రం రూ.15 కోట్ల మేర అవుతోంది. విద్యుత్తు ఛార్జీలకే ఏడాదికి రూ.2 కోట్లు చెల్లించాల్సి వస్తోంది.

తాగునీటి పథకం నిర్వహణకు 60 మంది వరకూ సిబ్బంది పనిచేస్తున్నారు. ఇందులో 30 మంది పొరుగు సేవల కింద పనిచేస్తున్నారు.

ముస్లిం మైనారిటీలకు తెదేపా ప్రాధాన్యం

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: ముస్లిం మైనారిటీలకు రాజకీయంగా తెదేపా ప్రాధాన్యం ఇస్తోందని నగర మైనారిటీ విభాగం ఉపాధ్యక్షుడు ఎండీ ఇనాముల్లా పేర్కొన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. కాకినాడ నగరపాలక సంస్థ ఎన్నికల్లో తెదేపా రెండు సీట్లను ముస్లిం మైనారిటీలకు కేటాయించిందన్నారు. 34వ డివిజన్ నుంచి తాహేరా ఖాతూన్, 21వ డివిజన్ నుంచి సుల్తానా బేగంకు కార్పొరేటర్లుగా పోటీచేసేందుకు సీట్లు కేటాయించిందన్నారు. మైనారిటీలపై గొప్పలు చెప్పుకునే వైకాపా కేవలం ఒక్క సీటుతోనే సరిపెట్టిందని ఇనాముల్లా విమర్శించారు. మైనారిటీ సోదరులు ఆలోచించి తెదేపాకు ఓట్లేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. నగరంలో స్థానిక ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు ముస్లిం మైనారిటీల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్నారని ఇనాముల్లా అన్నారు.

ధ్రువపత్రాలన్నీ డిజిలాకర్‌తో భద్రం

భానుగుడి సెంటర్, న్యూస్‌టుడే: పీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిజిటల్ ఇండియా ప్రోగ్రాంలో భాగంగా కామర్స్ విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ చప్పిడి కృష్ణ మాట్లాడుతూ డిజిలాకర్ విద్యార్థులకు ఏవిధంగా ఉపయోగపడుతుందో వివరించారు. దీని ద్వారా విలువైన డాక్యుమెంట్స్, ధ్రువపత్రాలను డిజిటల్ రూపంలో దాచుకోవచ్చన్నారు. ఇది పూర్తిగా ఆధార్ నంబరుపై ఆధారపడి ఉంటుందన్నారు. విశిష్ఠ అతిథి పంపన గోపికృష్ణ మాట్లాడుతూ డిజిలైజేషన్ సమాజంలో ఎన్నో మార్పులు తీసుకువచ్చిందన్నారు. అన్ని కంపెనీలు ఈఆర్‌పీ(సాప్)ని వాడటం వల్ల ఉత్పత్తి ఖర్చును గణనీయంగా తగ్గించుకోవచ్చన్నారు. కార్యక్రమంలో టీవీఎస్ సుబ్రహ్మణ్యం, కామర్స్ విభాగాధిపతి పాండు రంగారావు, డిజిలాకర్ కార్యదర్శి సీహెచ్. బాలాజీ, తదితరులు పాల్గొన్నారు.

నేడు లక్ష రుద్రాక్ష మహోత్సవం

ఐ.పోలవరం, న్యూస్‌టుడే: మురమళ్ల వీరేశ్వరస్వామి ఆలయంలో లక్ష రుద్రాక్ష మహోత్సవాన్ని ఆదివారం నిర్వహించేందుకు ఆలయ అధికారులు ఏర్పాట్లు చేశారు. శ్రావణమాసం మాసశివరాత్రి పురస్కరించుకుని ఈ పూజా కార్యక్రమం చేపడుతున్నట్లు ఆలయ ఛైర్మన్ జంపన బాబు, ఈవో వై.సత్యనారాయణ తెలిపారు. పవిత్ర వృద్ధగౌతమి గోదావరిలో రుద్రాక్షల సంప్రోక్షణ, విఘ్నేశ్వరపూజ, మహన్యాసపూర్వక రుద్రాభిషేకం, లక్ష బిల్వార్చన, పండితసత్కారం వంటి కార్యక్రమాలుంటాయని వివరించారు.

మెప్మా లక్ష్యాలు సాధించాలి

సామర్లకోటరూరల్, న్యూస్‌టుడే: సెప్టెంబరు నెలాఖరు నాటికి మెప్మా లక్ష్యాలను నూరుశాతం సాధించేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని మెప్మా మిషన్ డైరెక్టర్ చినతాతయ్య అన్నారు. స్థానిక టీటీడీసీలో శనివారం జిల్లాలోని 12 మున్సిపాల్టీల్లో పని చేస్తున్న డీపీఆర్‌వోలు, డీఈలు, సీవోలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చినతాతయ్య మాట్లాడుతూ 2017-18 మెప్మా ప్రోగ్రెస్ ప్రోగ్రాంను సెప్టెంబరు నెలాఖరు నాటికి పూర్తి చేయాలన్నారు. స్వయం సహాయక సంఘాల ద్వారా తీసుకున్న రుణాలతో మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించి తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించేలా కృషి చేయలన్నారు. కార్యక్రమంలో మెప్మా పీడీ రత్నబాబు, ఏవో తిరుపతిరావు, బీఎంసీ రత్నాకర్ పాల్గొన్నారు.

విమానాశ్రయ సమాచారం

జెట్ ఎయిర్‌వేస్ మొదటి సర్వీసు: రాజమహేంద్రవరం-హైదరాబాద్. బయలుదేరు సమయం: ఉదయం 11.15 రెండో సర్వీసు: రాజమహేంద్రవరం- హైదరాబాద్.

బయలుదేరు సమయం: మధ్యాహ్నం 2.45

స్పైస్ జెట్ సర్వీసు: రాజమహేంద్రవరం-హైదరాబాద్. బయలుదేరు సమయం: ఉదయం 11.30 ట్రూజెట్ మొదటి సర్వీసు: రాజమహేంద్రవరం- బెంగళూరు. బయలుదేరు సమయం: ఉదయం 9.25

రెండో సర్వీసు: రాజమహేంద్రవరం- హైదరాబాద్. బయలుదేరు సమయం: మధ్యాహ్నం 1.30

సర్వీసు ఆలస్యం

జెట్ ఎయిర్‌వేస్ విమాన సర్వీసు సుమారు గంట ఆలస్యంగా ప్రయాణించింది. ప్రతికూల వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో విమానం ఆలస్యమైంది.

-న్యూస్‌టుడే, కోరుకొండ

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45 ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: ఈ వారం గ్రహఫలం... కుటుంబ శ్రేయస్సుకు గృహయజమాని చేయవలసిన దానాలు?, 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: పాడుతా తీయగా (రిపీట్), 10-30: జబర్దస్త్ (కామెడీ షో) (రిపీట్), 11-30: జబర్దస్త్ జల్సా టైం (రిపీట్).

మధ్యాహ్నం

12-00: ఆలీతో సరదాగా: హీరోయిన్ రకుల్ ప్రీత్‌సింగ్‌తో.. (రిపీట్), 01-00: ఢీ-10 (డాన్స్ షో) (రిపీట్), 02-30: సండే సూపర్‌హిట్ సినిమా: లక్ష్యం (గోపీచంద్, అనుష్క).

సాయంత్రం

05-00: పుష్పక విమానం: (ప్రఖ్యాత దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు సినీ ప్రయాణం...), 05-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ (రిపీట్), 6-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ జల్సా టైం (రిపీట్)07-00: స్వరాభిషేకం: సుమధుర కవులకు రమణీయ రాగాంజలి

రాత్రి

09-00: ఈటీవీ న్యూస్, 9-30: పాడుతా తీయగా: (చిరుగళాల స్వర సమరం), 10-30: స్పెషల్ ఫిల్మ్‌బేస్డ్ ప్రోగ్రాం: జయహో జానకీ నాయకా.. హీరో శ్రీనివాస్, హీరోయిన్ రకుల్‌ప్రీత్‌సింగ్, దర్శకుడు బోయపాటి శ్రీను చెప్పిన సరదా సంగతులు... 11-00: స్పెషల్ మూవీ: ఇష్టం (చరణ్, శ్రేయ).

ఈటీవీ ప్లస్

మధ్యాహ్నం

11:00 పోవే..పోరా రిపీట్
12:00 ఎక్స్‌ప్రెస్ రాజా బ్యాండ్ బాజా
01:00 ఎక్స్‌ట్రా జబర్దస్త్ రిమిక్స్ రిపీట్
02:00 పటాస్ పంచెస్ రిపీట్
03:00 ఈ-జంక్షన్ రిపీట్

సాయంత్రం

04:00 పటాస్ రిపీట్
05:00 సండే కామెడీ మూవీ.. 'రెండు రెళ్ళు ఆరు'

రాత్రి

07:30 పటాస్ పంచెస్ రిపీట్
08:30 ఎక్స్‌ట్రా జబర్దస్త్ రిమిక్స్
09:30 నా షో నా ఇష్టం రిపీట్
10:30 సినిమా చూపిస్త మావ రిపీట్
11:30 పటాస్ రిపీట్

ఈటీవీ లైఫ్

యోగమంత్ర (ఉ. 6:00)
గెట్‌సెట్‌ఫిట్ (ఉ. 06:30, 07:00, 07:30, సా 05:00, 05:30,06:00)
అమృతం - (ఉ. 8:00, 12:30, రా. 8:00, 10:00)
హెల్దీ & టేస్టీ (ఉ. 8:30, మ. 1:00, రా. 08:30, 10:30)
ఆరోగ్యమస్తు (ఉ. 9:00, 10:30, సా. 4:00, రా. 7:00)
డా.ఈటీవీ - (ఉ. 9:30, 11:00, మ. 3:30, సా. 6:30)
మానస (ఉ. 10:00, మ. 12:00, 1:30, రా. 7:30)
హోమియో (మ. 2:00)
ఆయుష్ (మ. 2:30)
అందరికి ఆరోగ్యం (మ. 3:00)
బాడీ మైండ్ & సోల్ - అంతరంగం (రా. 9:00, 11:00)
బాడీ మైండ్ & సోల్ - సుఖజీవనం (రా. 9:30,11:30)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు 7-00: సన్‌రైజ్ సినిమా: లేడీస్ డాక్టర్ (రాజేంద్రప్రసాద్, కీర్తన), 10-00: మార్నింగ్ షో: పవిత్రప్రేమ (సుధాకర్, జయమాలిని), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: తొలివలపు (గోపీచంద్, స్నేహ), సాయంత్రం: 4-00: ఈవినింగ్‌షో: ఇండియన్ సోల్జర్ (అరుణ్ పాండ్యన్, వినీత), రాత్రి: 7-00: ఫస్ట్‌షో: భక్తజయదేవ (ఏఎన్నార్, భానుమతి), 10-00: అపురూపచిత్రాలు: నటసామ్రాట్ ఏఎన్నార్, కృష్ణకుమారి నటించిన కమనీయకుటుంబ కథా చిత్రం 'వాగ్దానం' విశేషాలు....

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - గోధుమరవ్వ గారెలు & పచ్చిజొన్న ఓట్స్ టిక్కిస్, ఉ.8.00 : వంటచేయుతరమా - బ్రెడ్ కబాబ్స్, ఉ.9.30: గోరుముద్దలు - మంగుళూర్ బన్స్, ఉ.11.00 : బాబాయ్ హోటల్ - సగ్గుబియ్యం పెరుగు వడలు & టొమాటో రోటి పచ్చడి, ఉ.11.30, రా.10:00: సూపర్ చెఫ్ - పొట్లకాయ వడ కర్రీ, మ.12.00, రా.8:30: సూపర్ భీమ్ - గేమ్‌షో, మ.1.00: ఇంటింటి నేస్తంలా వచ్చేస్తుంది మీ అతిథి, మ.1.30, రా.08.30: ప్రముఖ రెస్టారెంట్‌లో ఆహారవీధిలో, మ.2.00: చోటా చెఫ్ - ఎగ్ పకోడి, మ.2.15: పిండివంటలు, ప్రసాదాలు - గుళ్ళ శనగపప్పు జంతికలు & ఆవల్ పుట్టు, మ.2.45: పదండి విందుకు - ప్రముఖ రెస్టారెంట్‌లో, మ.3.15, రా.7.30: డిజైనర్ డిష్ - తెరియాకు చికెన్, సా.5.00: స్నాక్స్ - టొమాటో పాస్తా, రా.7.00: మమ్మీస్ కిచెన్ - మ్యాకోరోని చీజీ బాల్స్, రా.8.00: బ్రేక్ ఫాస్ట్ షో - ఓట్స్ & వెజిటబుల్ బ్రాత్ & ఓట్స్ లీఫి ఆలూ పరోట, రా.10.15: చోటా చెఫ్ - ఎగ్ పకోడి.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-30 అంతర్యామి, 08-30 యువ, 09-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 10-00 ఘంటారావం, 10-30 లక్ష్యం, 11-00 ఘంటారావం, 11-30 తెలుగు వెలుగు, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30: నారీ భేరి: శ్రీ మహాగణపతి, 01-00 ఈటీవీ 360⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: హెపటైటిస్ బి, సి... **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30: తీర్థయాత్ర: శ్రీ చింతామణి గణేశ్ స్వామి ఆలయం, ఉజ్జయిని, మధ్యప్రదేశ్, 05-00 ఘంటారావం, 05-30 ఔరా!, 06-00 ఘంటారావం, 06-30 శ్రీనిలయం, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-30 ఈటీవీ 360⁰, 09-00: మార్గదర్శి: హరీష్ హండే, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం,11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-30 అంతర్యామి, 08-30 యువ, 09-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 10-00 ఘంటారావం, 10-30 లక్ష్యం, 11-00 ఘంటారావం, 11-30 తెలుగు వెలుగు, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30: నారీ భేరి: శ్రీ మహాగణపతి, 01-00 ఈటీవీ 360⁰, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30: తీర్థయాత్ర: శ్రీ వేంకటరమణ దేవస్థానం, మంజుగుని, కర్ణాటక, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ: హెపటైటిస్ బి, సి... 05-00 ఘంటారావం, 05-30 ఔరా!, 06-00 ఘంటారావం, 06-30 శ్రీనిలయం, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-30 ఈటీవీ 360⁰, 09-00: మార్గదర్శి: హరీష్ హండే, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి.

ఏ ఛానల్లో ఏముంది.. 20-08-2017

SVBC — **ఉదయం:** 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 విష్ణుసహస్ర నామ స్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు సమాహారం, 08-00 శతమానం భవతి, 08-30 పూజకు వేళాయె - సూర్యభగవాన్, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 భగవద్గీత - బాలవికాసం, 11-00 వెంకటేశ్వర వైభవం, 11-30 ప్రత్యేక వార్తలు - ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం + లైవ్ డోలోత్సవం, 02-00 సినిమా, **సాయంత్రం:** 04-30 అరసవెల్లి - డాక్యుమెంటరీ, 05-00 లైవ్ ఎస్.డి. సేవ - తిరుమల + ప్రత్యేక వార్తలు + లక్ష్మీగద్యం, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + భావయామి రఘురామం, 08-00 అన్నమయ్య పాటకు పట్టాభిషేకం, 09-30 భరతోత్సవం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 మహాభారతం - అనుశాసనిక పర్వం.

భక్తి TV — **ఉదయం:** 06-00 శ్రీగణేశసహస్రం, 06-30 శ్రీలక్ష్మీసహస్రం, 07-00 అర్చన, 07-30 మంత్రపుష్పం, 08-00 పుణ్యక్షేత్రం, 08-30 వారఫలం, 09-30 ధర్మక్షేత్రం, 11-00 ధర్మసందేహాలు, 11-30 వేదం..జీవననాదం, **సాయంత్రం:** 05-30 శ్రీగణేశ సహస్రం, 06-00 శ్రీలక్ష్మీసహస్రం, **రాత్రి:** 07-00 భక్తివిశేషాలు, 07-30 వేదం.. జీవననాదం, 08-00 వారఫలం, 09-00 ధర్మక్షేత్రం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తివిశేషాలు.

జీ తెలుగు — ఉదయం: 06-30 టెలీ షాపింగ్, 07-30 శ్రీకరం శుభకరం, 08-00 డా.సుభాష్ చంద్ర షో, 09-00 సినిమా: పూజ, మధ్యాహ్నం: 12-00 శ్రావణ లక్ష్మీ ఈవెంట్ రిపీట్, 03-00 సినిమా: పండగచేస్కో, సాయంత్రం: 06-00 సినిమా: విన్నర్, 09-00 కొంచెం టచ్‌లో ఉంటే చెప్తా, 10-00 పెళ్లిపుస్తకం, 10-30 పోలీస్ డైరీ, 11-30 చిత్రపురి.

మా — **ఉదయం:** 07-00 ఫిల్మ్‌బేస్డ్, 07-30 విహారి, 08-00 రాశి ఫలాలు, 09-00 సినిమా: 24, **మధ్యాహ్నం:** 12-00 సినిమా: జనతా గ్యారేజ్, 03-00 సినిమా: సర్దార్ గబ్బర్‌సింగ్, **సాయంత్రం:** 06-00 62వ ఫిల్మ్‌ఫేర్ అవార్డ్స్, 09-00 బిగ్ బాస్, 10-30 బిగ్ బాస్ (రిపీట్).

జెమిని — **ఉదయం:** 06-00 నిత్యారాధన, 06-30 టెలీ షాపింగ్, 07-00 సకలసిద్ధి, 07-30 సినిమా: కితకితలు, 10-20 సినిమా: నరసింహ, **మధ్యాహ్నం:** 02-10 సినిమా : కరెంట్ తీగ, **సాయంత్రం:** 04-50 సినిమా: రేస్ గుర్రం, **రాత్రి:** 08-30 నం.1 యారి విత్ రానా, 10-30 సినిమా: శ్రీఆంజనేయం.

HBO — ఉదయం: 06-00 ఆల్‌మోస్ట్ హీరోస్, 07-35 మిషన్: ఇంపాజిబుల్ రోగ్ నేషన్, 09-49 కుంగ్ ఫూ పాండా , 11-25 స్పై కిడ్స్ 2 ఐస్‌ల్యాండ్ ఆఫ్ లాస్ట్ డ్రీమ్స్, 01-21 13 అవర్స్, మధ్యాహ్నం: 03-55 స్టార్ ట్రెక్ ఇన్‌టు డార్క్‌నెస్, సాయంత్రం: 06-17 ది డార్క్‌నైట్, రాత్రి: 09-00 పాన్, 11-00 ఘోస్ట్ రైడర్ : స్పిరిట్ ఆఫ్ వెంగెన్స్

STAR MOVIES — ఉదయం: 06-15 బ్యాటిల్ ఎర్త్, 07-39 టామ్ యుమ్ గూంగ్ 2, 09-45 ది ఇన్‌క్రెడిబుల్స్, మధ్యాహ్నం: 12-04 ఐస్ ఏజ్: కొలిజన్ కోర్స్, 01-57 మేజ్ రన్నర్: ది స్కార్చ్ ట్రయల్స్, సాయంత్రం:04-36 హోమ్ ఎలోన్ 3, 06-51 కుంగ్ ఫూ హస్టిల్, రాత్రి: 09-00 ది అమేజింగ్ స్పైడర్ మ్యాన్ 2, 11-59 పెర్సీ జాక్సన్& ది ఒలంపియన్స్: ది లైటింగ్ థీఫ్.

WB — ఉదయం: 06-00 మార్స్ అటాక్, 07-35 లెతల్ వెపన్, 09-21 గ్రోన్ అప్స్, 11-03 మ్యాడ్ మ్యాక్స్ 2 : ది రోడ్ వారియర్, మధ్యాహ్నం: 12-40 బి సమ్‌బడి, 02-16 ఎంటరేజ్, 03-52 రెడ్ 2, సాయంత్రం: 05-49 సీడన్ రెక్స్, రాత్రి: 07-00 అరౌండ్ ది వరల్డ్ ఇన్ 90 డేస్, 09-00 మిస్టర్ గో, 11-18 స్ట్రీట్ ఫైటర్: ఏసియన్స్ ఫిస్ట్.

StarGOLD — ఉదయం: 06-45 జిడ్డి, 09-50 సింగం రిటర్న్స్, మధ్యాహ్నం: 12-55 ది ఘాజీ అటాక్, 03-35 షోలే, రాత్రి: 08-00 ధ్రువ, 11-20 దబంగ్.

పంటలకు పొటాష్ ప్రాధాన్యం

పైరుకు పొటాషియం పోషకం తగినంత మోతాదులో అందినపుడు ఆరోగ్యంగా, దృఢంగా ఉంటుందని డాక్టర్ కేయల్.రావ్ గరికపాడు కేవీకే శాస్త్రవేత్తలు పి.వెంకట సుబ్బయ్య, జ్యోతి, రాజశ్రీ వివరించారు.

- మొక్కల్లో జరిగే జీవ రసాయన క్రియలకు, ఆకుల్లో తయారైన పిండి పదార్థం ఇతర భాగాలకు చేరేందుకు, ఎంజైముల తయారీలోను పొటాష్ ఉపయోగపడుతుంది.
- పైరుకు రోగ నిరోధక శక్తిని పెంచి పురుగులకు, తెగుళ్ళకు త్వరగా లొంగిపోకుండా చేస్తుంది. శాఖీయ భాగాలను, కాండాన్ని బలపరిచి నేలపై వాలిపోనీయదు.
- గింజకట్టు పూర్తిగా బరువుగా ఉండి, గింజల నాణ్యత పెరుగుతుంది. ప్రత్యేకించి పండ్లు, కూరగాయల్లో ఉత్పత్తుల నాణ్యత పెరగడానికి దోహదపడుతుంది.
- వర్షాభావ పరిస్థితులు, చలి వాతావరణం వంటి ప్రతికూల పరిస్థితులను పైరు తట్టుకోవడానికి ఉపయోగపడుతుంది. పత్తి, మిరప, ఉల్లి, పసుపు, అల్లం, అరటి, వేరుసెనగ, కొబ్బరి మొదలైన పైర్లు పొటాష్‌ను అధికంగా తీసుకుంటాయి.

పొటాష్ లోపిస్తే..

- ముదురు ఆకుల అంచులు ఆకుపచ్చని రంగు నుండి పసుపురంగుకు మారి ఎండిపోవడం, ఆకుల మొనలు గోధుమ రంగుకు మారి దిగువ భాగానికి విస్తరిస్తాయి.
- పెరుగుదల నెమ్మదిగా ఉండి మొక్క గిడసబారుతుంది. కాండం బలంగా ఉండక సులభంగా వాలిపోతుంది.
- త్వరితంగా చీడపీడలకు గురవుతుంది. దీంతో పంట నాణ్యత, దిగుబడి తగ్గిపోతుంది. పండ్లు, కూరగాయ పంటల్లో రంగు, రుచి, వాసన, రవాణాలో నిల్వ ఉండే గుణం బాగా క్షీణిస్తాయి.
- పైర్లకు పొటాష్ పోషకాన్ని మ్యూరేట్ ఆఫ్ పొటాష్, సల్ఫేట్ ఆఫ్ పొటాష్ వంటి సూటి ఎరువుల ద్వారా గాని పొటాష్ ఉన్న కాంప్లెక్స్ ఎరువుల ద్వారా గాని వేసి అందించవచ్చు.
- మ్యూరేట్ ఆఫ్ పొటాష్ (పొటాషియం క్లోరైడ్) ఎరువు పూర్తిగా నీటిలో కరుగుతుంది. ఇందులో 60శాతం పొటాష్, 48శాతం క్లోరైడ్ ఉంటుంది. సాధారణంగా తెల్లని స్ఫటికాలుగా ఉంటుంది.
- ముడి పదార్థం లభించిన ప్రదేశాన్ని బట్టి ఎరుపు, తెలుపు కలిపిన చిన్న పలుకులుగా ఉండవచ్చు. ఇది అన్ని రకాల నేలల్లో సాధారణ పైర్లకు వేసుకోవచ్చు.



పొటాష్ లోపించిన ఆకు

క్లోరైడ్ వల్ల నాణ్యత దెబ్బతినే పొగాకు, బంగాళదుంప పైర్లకు మాత్రం వేయరాదు. ఈ పైర్లకు సల్ఫేట్ ఆఫ్ పొటాష్ వేసుకోవాలి. సల్ఫేట్ ఆఫ్ పొటాష్ (పొటాషియం సల్ఫేట్) లో 50శాతం పొటాష్‌తో పాటు 18 శాతం గంధకం ఉంటుంది. ఇది నీటిలో పూర్తిగా కరుగుతుంది. ఇది అన్ని రకాల పైర్లకు వాడుకోవచ్చు. కానీ దీని ధర మ్యూరేట్ ఆఫ్ పొటాష్ కన్నా ఎక్కువగా ఉంటుంది. నాణ్యత కోసం పొగాకు, బంగాళదుంప, నిమ్మ, ద్రాక్ష, అరటి, మిర్చి పైర్లకు వాడుకోవచ్చు. పొటాష్ ఎరువులను మెట్ట పైర్లల్లో ఒకేసారి, మాగాణి ఆరుతడి పైర్లల్లో రెండు సార్లుగా విభజించి వేసుకోవాలి.

మార్కెట్‌లో పొటాష్ ఎరువులు

మ్యూరేట్ ఆఫ్ పొటాష్ (60శాతం), సల్ఫేట్ ఆఫ్ పొటాష్ (50శాతం), 15-15-15, 14-35-14, 12-32-16, 10-26-26, 17-17-17, 19-19-19, 14-28-14 మొదలైనవి.

–న్యూస్‌టుడే, ఎమ్మిగనూరు (వ్యవసాయం)

వర్షాకాలంలో పశువులకు వచ్చే వ్యాధులు

వర్షాకాలంలో పశువులకు వ్యాధులు ఎక్కువగా వచ్చే అవకాశం ఉంది. వాటిని త్వరితగతిన గుర్తించగలితే ప్రాణాపాయం నుంచి తప్పించవచ్చని పశ్చిమగోదావరి జిల్లా పాలకోడేరు మండల పశువైద్యులు సత్యనారాయణ తెలిపారు. వర్షాలకు లేత పచ్చిగడ్డి విరివిగా లభించడంతో పారుడు వ్యాధి వస్తుంది. దీన్ని గుర్తించగానే సాధారణ మందులు ఇస్తే తగ్గిపోతుంది. వర్షాలు ప్రారంభంలో పశువులకు ఎక్కువగా గొంతువాపు, జబ్బవాపు వ్యాధులు వస్తుంటాయి.

గాలికుంటు వ్యాధి: ప్రస్తుత వాతావరణానికి గాలికుంటు వ్యాధి సోకిన పశువులకు జ్వరం 104 నుంచి 106 డిగ్రీలు ఉంటుంది. నోటి నుంచి స్రావాలు వస్తాయి. కాలి గిట్టలు, నోటిలో పుండ్లు వస్తాయి. దీంతో పశువు సరిగా నడవలేదు. మేత మేయలేదు. వ్యాధి సోకిన పశువును ఇతర పశువుల నుంచి వేరుచేసి ఉంచి టీకాలు వేయించాలి. పశు వైద్యాధికారులు ఈ టీకాలను సెప్టెంబర్ నెలలో ఉచితంగా వేస్తారు.

న్యుమోనియా వ్యాధి: పశువులు, గొర్రెలు, మేకలు అధిక తేమ ఉన్న వాతావరణంలో ఎక్కువ సమయం ఉండటం వల్ల జీవాలు న్యుమోనియా వ్యాధిబారిన పడుతుంటాయి. ఈ వ్యాధి సోకిన పశువులు, గొర్రెలు, మేకలు ఊపిరి తీసుకోవడానికి ఇబ్బంది పడతాయి. న్యుమోనియా నివారణకు పశువులను, జీవాలను పొడి వాతావరణంలో ఉండేలా చూడాలి. తేమ, చలిగాలులు తగలకుండా చర్యలు చేపడితే పశువులు సాధారణ స్థితికి వస్తాయి.

– న్యూస్‌టుడే, పాలకోడేరు

రాజమహేంద్రవరం స్టేషన్‌లో రైళ్ల రాకపోకలు

విశాఖపట్నం వైపు వెళ్లే రైళ్ల సమయాలు

రైలు నెం.	పేరు	వచ్చే సమయం	బయలుదేరు సమయం
12704	ఫలక్‌నుమ, సికింద్రాబాద్-హౌరా	00:01	00:03
12375	చెన్నై సెంట్రల్- హసన్‌సోల్ జంక్షన్ (ఆది)	00:11	00:13
12836	యశ్వంత్‌పూర్- హాథియా (గురు, శని)	00:11	00:13
12846	యశ్వంతపూర్-భువనేశ్వర్ (బుధ)	00:11	00:13
12890	యశ్వంత్‌పూర్- టాటా(మంగళ)	00:11	00:13
22613	చెన్నై- హల్దియా (శుక్ర)	01:11	00:13
22852	మంగుళూరు సెంట్రల్- సత్రాగచి (సోమ)	00:11	00:13
22888	యశ్వంత్‌పూర్- హౌరా	01:15	01:17
12728	గోదావరి, హైదరాబాద్-విశాఖపట్నం	01:39	01:41
22840	చెన్నై- హౌరా	01:43	01:45
15905	వివేక్ ఎక్స్‌ప్రెస్ కన్యాకుమారి- దిబ్రూగడ్ (శని)	02:01	02:03
22860	చెన్నై సెంట్రల్-పూరీ (మంగళ)	02:01	02:03
22826	చెన్నై సెంట్రల్-షాలీమార్ (శుక్ర)	02:01	02:03
22604	విల్లుపురం జంక్షన్- ఖరగ్‌పూర్ (బుధ, గురు)	02:01	02:03
22606	విల్లుపురం జంక్షన్- పురూలియా (ఆది)	02:01	02:03
12784	సికింద్రాబాద్- విశాఖపట్నం (ఆది)	02:05	02:07
17016	విశాఖ, సికింద్రాబాద్- భువనేశ్వర్	03:00	03:20
12740	గరీబ్‌రథ్, సికింద్రాబాద్-విశాఖపట్నం	04:06	04:08
12253	యశ్వంత్‌పూర్- బాగల్‌పూర్ (ఆది)	05:11	05:13
22856	తిరుపతి- సత్రాంగజ్ జంక్షన్ (మంగళ)	05:11	05:13
18048	వాస్కోడిగామా, వాస్కోడిగామా-హౌరా (సోమ, బుధ, శుక్ర, శని)	05:11	05:13
17209	శేషాద్రి బెంగళూర్ సిటీ- కాకినాడ టౌన్	05:18	05:20
12738	గౌతమీ, సికింద్రాబాద్- కాకినాడపోర్టు,	05:37	05:39
12776	సికింద్రాబాద్- కాకినాడ టౌన్ (మంగళ, గురు, శని)	05:50	05:52
17487	తిరుమల, తిరుపతి-విశాఖపట్నం	06:02	06:07
18510	నాందేడ్- విశాఖపట్నం (సోమ, శుక్ర)	06:15	06:17
18310	నాంథేడ్ -సంబల్‌పూర్ (ఆది, బుధ)	06:15	06:17
22870	చెన్నైసెంట్రల్- విశాఖపట్నం (బుధ)	06:30	06:32
12829	చెన్నైసెంట్రల్ - భువనేశ్వర్ (శని)	06:30	06:32
22802	చెన్నై- విశాఖపట్నం (ఆది)	07:08	07:10
22834	కృష్ణరాజపురం- భువనేశ్వర్, (బుధ)	07:08	07:10
12897	పుదుచ్చేరి- భువనేశ్వర్, (గురు)	07:51	07:53
17643	సర్కార్, చెన్నైసెంట్రల్- కాకినాడపోర్టు	07:25	07:27
12666	కన్యాకుమారి-హౌరా (ఆది)	07:51	07:53
15629	చెన్నై ఎగ్మోర్ -గౌహతి (మంగళ)	07:51	07:53
12664	తిరుచనాపల్లి- హౌరా (బుధ, శని)	07:51	07:53
15929	చెన్నైసెంట్రల్- దిబ్రూగడ్ (శుక్ర)	07:51	0753
12897	పుదుచ్చేరి- భువనేశ్వర్ (గురు)	07:51	07::53
18520	లోకమాన్య టర్మినల్-విశాఖపట్నం	08:00	08:02
12718	రత్నాచల్ విజయవాడ- విశాఖపట్నం	08:21	08:23
12840	మెయిల్ చెన్నైసెంట్రల్- హౌరా	09:09	09:14
18464	ప్రశాంతి బెంగళూర్‌సిటీ- భువనేశ్వర్	09:21	09:23
12722	లింక్, నిజాముద్దీన్-విశాఖపట్నం	09:32	09:34
13352	బొకారో, అలెప్పీ- బొకారో స్టీల్‌సిటీ	10:10	10:15
18502	గాంధీదామ్- విశాఖపట్నం (మంగళ)	10:23	10:25
17222	లోకమాన్య టెర్మినల్- కాకినాడటౌన్ (సోమ, శుక్ర)	11:04	11:06
12864	యశ్వంత్‌పూర్- హౌరా	12:00	12:05
17239	సింహాద్రి గుంటూరు- విశాఖపట్నం	13:15	13:20
12774	సికింద్రాబాద్-షాలీమార్ (మంగళ)	13:36	13:38
12804	స్వర్ణజయంతి నిజాముద్దీన్- విశాఖపట్నం (సోమ, గురు)	13:36	13:38
22850	సికింద్రాబాద్- షాలీమార్ (శుక్ర)	13:36	13:38
22416	ఏపీఏసీ ఎక్స్‌ప్రెస్, న్యూఢిల్లీ- విశాఖపట్నం	14:40	14:42
12513	సికింద్రాబాద్- గౌహతి (ఆది)	15:25	15:27
12515	త్రివేండ్రం సెంట్రల్- గౌహతి (సోమ)	15:27	15:29
22643	యర్నాకులం జంక్షన్-పట్నాజంక్షన్ (మంగళ, బుధ)	15:27	15:29
12509	సికింద్రాబాద్- గౌహతి (గురు, శుక్ర, శని)	15:27	15:29
18112	బయ్యప్పనహలీ- టాటా(సోమ)	15:40	15:42
12806	జన్మభూమి, సికింద్రాబాద్- విశాఖపట్నం	15:47	15:49
11019	కోణార్క్, ముంబయ్- భువనేశ్వర్	16:39	16:41
18638	యశ్వంత్‌పూర్- హాథియా (మంగళ)	16:40	16:42
22842	చెన్నైసెంట్రల్- సత్రాగంజ్ (బుధ)	16:40	16:43
22884	యశ్వంత్‌పూర్-పూరి (ఆది)	17:40	17:42
12842	కోరమండల్ చెన్నైసెంట్రల్-హౌరా, (బుధ)	17:32	17:37
17205	షిరిడీ, మన్మాడ్‌జంక్షన్- కాకినాడ టౌన్ (సోమ, బుధ, శుక్ర)	17:45	17:47
18504	సాయినగర్ షిర్డీ- విశాఖపట్నం (శని)	17:45	17:47
12659	గురుదేవ్ నాగర్‌సోయిల్- షాలీమార్ (సోమ)	18:40	18:45
15901	యశ్వంత్‌పూర్-దిబ్రూగడ్, (మంగళ)	19:10	19:12
12507	యర్నాకులం జంక్షన్- గౌహతి (బుధ)	19:10	19:12
15227	యశ్వంత్‌పూర్ -ముజఫర్‌పూర్ (గురు)	19:10	19:12
22641	త్రివేండ్రం -షాలీమార్ (శుక్ర, ఆది)	19:10	19:12
22818	మైసూర్- హౌరా (సోమ)	19:10	19:12
22501	కేసీఆర్ బెంగళూర్ సిటీ- న్యూ టిన్సుకియా, (మంగళ)	19:10	19:12
22702	ఉదయ్, విజయవాడ- విశాఖపట్నం, (మంగళ, ఆది)	19:25	19:27
18646	ఈస్ట్‌కోస్టు, హైదరాబాద్- హౌరా	19:22	19:27
17203	భాగోల్- కాకినాడ టౌన్ (ఆది)	19:37	19:42
22878	యర్నాకులం- హౌరా (బుధ)	21:13	21:15
22838	యర్నాకులం- హటాయ్, (మంగళ)	21:13	21:15
22872	తిరుపతి- భువనేశ్వర్ (సోమ)	21:36	21:38
22880	తిరుపతి- భువనేశ్వర్ (ఆది)	21:36	21:38
18402	వాకా- పూరీ (గురు)	21:36	21:38
18568	కొల్లాం జంక్షన్-విశాఖపట్నం (శని)	21:36	21:38
17482	తిరుపతి- బిలాస్‌పూర్, (సోమ, శుక్ర)	23:50	00:25
17480	తిరుపతి- పూరి, (సోమ, శుక్ర)	23:50	00:25
విశాఖపట్నం వైపు వెళ్లే పాసింజరు రైళ్లు			
57271	విజయవాడ- రాయఘడ్	01:05	01:10
57229	మచిలీపట్నం- (నర్సాపురం) విశాఖపట్నం	02:30	02:45
67295	రాజమహేంద్రవరం- విశాఖపట్నం		11:15
57225	విజయవాడ- విశాఖపట్నం	12:35	12:40
57257	తిరుపతి- కాకినాడ పోర్టు	18:15	18:20
57231	విజయవాడ- కాకినాడ పోర్టు	20:42	20:47

రాజమహేంద్రవరం రైల్వేస్టేషన్ ద్వారా రాకపోకలు సాగించే రైళ్లవివరాలు, రిజర్వేషన్, వేళలు, తదితర అంశాలకు సంబంధించి కింది ఫోన్ నెంబర్లలో సంప్రదించవచ్చు
రైల్వే ఎంక్వయిరీ– 133, 0883 2423535రైల్వే రిజర్వేషన్– 135, 0883 2478955

ఆర్ట్స్ కళాశాలలో అధ్యాపకులను నియమించాలి

రాజమహేంద్రవరం నగరపాలకసంస్థ, న్యూస్‌టుడే: రాజమహేంద్రవరం ఆర్ట్స్ కళాశాలలో ఖాళీగా ఉన్న అధ్యాపకుల పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్రను కలిసి వినతిపత్రం అందజేశారు. శనివారం రాజమహేంద్రవరం వచ్చిన మంత్రిని అటానమస్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులు వివిధ సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పవన్ మాట్లాడుతూ గత ఏడాది ఈ కళాశాల నుంచి 32 మంది సీనియర్ అధ్యాపకులను బదిలీ చేయడం జరిగిందని, వారి స్థానంలో ఇప్పటి వరకూ నలుగురు మాత్రమే వచ్చారని తెలిపారు. అందువల్ల పూర్తి స్థాయిలో తరగతులు జరగడం లేదని తెలిపారు. ప్రస్తుతం గెస్ట్ ఫ్యాకల్టీని నియమించారన్నారు. తక్షణమే శాశ్వత ప్రాతిపదికన అధ్యాపకులను నియమించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు శివనాగు, మౌళి, గణేష్ పాల్గొన్నారు.

రైలు ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి దుర్మరణం

రాజమహేంద్రవరం నేరవార్తలు: పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొన్న ప్రమాదంలో గుర్తుతెలియని వ్యక్తి దుర్మరణం పాలైన సంఘటన స్థానిక గోదావరి రైల్వేస్టేషన్‌లో చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సుమారు 30 ఏళ్ల వయసుగల వ్యక్తి శనివారం మధ్యాహ్నం 3 గంటల సమయంలో గోదావరి రైల్వేస్టేషన్‌లో పట్టాలు దాటుతుండగా అదే సమయంలో వేగంగా వచ్చిన రైలు అతడిని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో అతడి తల పగిలి, కాళ్లు రెండూ తెగిపోయి దుర్మరణం పాలయ్యాడు. నలుపురంగు శరీర వర్ణం కలిగి, సుమారు 5.4 అడుగుల ఎత్తు ఉన్నాడు. ఎడమ చేతిపై స్వాతి, వరలక్ష్మి అనే పేర్లు ఉన్నాయి. ప్రభుత్వ రైల్వే హెచ్‌సీ ఎం.రామకృష్ణ సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని ప్రభుత్వాసుపత్రి మార్చురీలో భద్రపరిచారు. అతడి వివరాలు తెలిసినవారు సమాచారం అందించాలని కోరారు.

రత్నగిరిపై...



రత్నగిరిపై మృతిచెందిన వ్యక్తి

అన్నవరం: రత్నగిరిపై పాత సెంటినరీ కాటేజీ ఎదురుగా ఉన్న రోడ్డులో గుర్తుతెలియని వ్యక్తి(40) మృతిచెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం ఉందని దేవస్థానం అధికారులు అందించిన సమాచారంతో పోలీసులు పరిశీలించారు. మృతుడు ఎవరు, ఏ ప్రాంతానికి చెందినవాడనే వివరాలు మాత్రం తెలియరాలేదు. రెండ్రోజులుగా కొండపైనే భిక్షాటన చేసుకుంటూ తిరుగుతున్నాడని పలువురు సమాచారం అందించారు. మృతదేహాన్ని ప్రత్తిపాడు ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై పార్థసారథి తెలిపారు.

పశుగ్రాస క్షేత్రాలకు జియో ట్యాగింగ్

కేశవరం(మండపేట రూరల్), న్యూస్‌టుడే: జిల్లాలో మహాత్మాగాంధీ ఉపాధి హామీ పథకం ద్వారా 600 ఎకరాల్లో ఏర్పాటు చేసిన సూపర్ నేపియర్ పశుగ్రాస క్షేత్రాలకు జియో ట్యాగింగ్ చేసినట్లు నాబార్డ్ కన్సల్టెన్సీ సర్వీసెస్ సాంకేతిక నిపుణుడు పి.వెంకటరావు చెప్పారు. కేశవరంలోని పశుగ్రాస క్షేత్రాలను శనివారం పరిశీలించి జియో ట్యాగింగ్ చేశారు. ఉపాధి హామీ పథకంలో ఎంపిక చేసిన లబ్ధిదారులకు వివిధ దశల్లో క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి డబ్బులు చెల్లిస్తామని తెలిపారు. జిల్లాలో అన్నిప్రాంతాల్లోని పశుగ్రాసక్షేత్రాలకు జియోట్యాగింగ్ పూర్తిచేసినట్లు ఆయన తెలిపారు. ద్వారపూడి పశువైద్యులు పి.వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.



పశుగ్రాస క్షేత్రానికి జియో ట్యాగింగ్ చేస్తున్న నిపుణులు

సందడే సందడి

(మొదటి పేజీ తరువాయి) రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి, ఇతర నేతలు వీరికి దిశానిర్దేశం చేశారు. అనంతరం విలేకరుల సమావేశాన్ని నిర్వహించిన వైకాపా సీనియర్ నేత ధర్మాన ప్రసాదరావు మాట్లాడుతూ కాకినాడకు మూడేళ్లలో ఏమి చేశారని ప్రశ్నించారు. కేంద్రం నిధులు ఇచ్చినా స్మార్ట్‌సిటీ ద్వారా కేవలం రూ.10 కోట్ల విలువైన పనులే చేపట్టారని విమర్శించారు. కాకినాడకు సీఎం ఇచ్చిన హామీలు మూడేళ్లు అయినా మొదలు కాలేదన్నారు.

డివిజన్లలో ప్రచార హోరు

ఎన్నికల ప్రచారంతో డివిజన్ల పరిధిలో సందడి నెలకొంది. ఒక్కో డివిజన్‌లో ఇద్దరు, ముగ్గురు అభ్యర్థులు ఒకే సారి ప్రచారానికి రావడంతో స్థానికంగా కోలాహలం చోటుచేసుకుంది. తెదేపా, భాజపా, వైకాపా అభ్యర్థులు, నేతలు డివిజన్లలో జోరుగా ప్రచారాన్ని సాగిస్తుండగా కాంగ్రెస్ నేతలు ఎన్నికల శిబిరాలను ప్రారంభించడలో నిమగ్నమయ్యారు. వర్షం కురుస్తున్నా ఎన్నికల ప్రచారం జోరుగా కొనసాగింది.



సమ్మర్ ప్యాలెస్‌లో..
చల్లగుండు చదువులతల్లీ
విద్యాలయంగా వెలుగొందుతున్న నగరం

న్యూస్‌టుడే, భానుగుడి సెంటర్

వందేళ్లకు పైగా చరిత్ర కలిగిన పీఆర్ కళాశాల ఒకప్పుడు రాజా గంగాధర రామారావు సమ్మర్ ప్యాలెస్. ఆంగ్లేయ కలెక్టరుకు కార్యాలయం నిమిత్తం అప్పట్లో ఇచ్చారు. రాజావారు కళాశాలను స్థాపించాలనుకుంటున్నారని తెలియగానే కలెక్టర్ ఆర్థర్ సర్వేజ్ 1869లో బంగ్లాను ఖాళీచేసి ఇచ్చారు. దీంతో పితాపురం రాజు కృతజ్ఞతా పూర్వకంగా కలెక్టరు విగ్రహాన్ని లండన్‌లో తయారు చేయించి సైన్సు కళాశాలలోని క్వాడ్రయింగ్ హాలులో పెట్టించారు. ఇలా చరిత్ర గల పలు విద్యాలయాలు, ఉన్నత విద్యాసంస్థల వేదికలుగా మన నగరంలో కొలువుదీరాయి.



పీఆర్ కళాశాలకు...

దివాన్ బహదూర్ డాక్టర్ రఘుపతి వెంకట రత్నంనాయుడు 1905 నుంచి 1907 వరకు, 1918 జులై నుంచి 1919 వరకు ప్రిన్సిపల్‌గా పనిచేశారు. 1932లో స్త్రీ అధ్యాపకురాలి నియామకంతో ఆంధ్రా విశ్వవిద్యాలయం పరిధిలో మొదటిసారి ఈ కళాశాల గుర్తింపు తెచ్చుకుంది. స్త్రీలకు ఉచితంగా విద్య నేర్పే కళాశాలలు చాలా తక్కువ. దీంతో దేశం నలుమూలల నుంచి విద్యార్థినులు ఇక్కడికి వచ్చేవారు. సుప్రసిద్ధ రాజనీతి శాస్త్ర ఆచార్యులు మామిడిపూడి వెంకట రంగయ్య 1910-1913 వరకు కళాశాలలో అధ్యాపకులుగా పనిచేశారు. కళాశాలకు క్రికెట్ ఆడటంలో గొప్ప పేరు ప్రఖ్యాతులు ఉండేవి. అప్పట్లో ఈ కళాశాలలో రంజీ మ్యాచ్‌లు నిర్వహించేవారు. కొటారి కనకయ్య నాయుడు(సీకే నాయుడు), ఎం.వీరాస్వామి, యం.హరిరాం, కపాడియా, ఎం.ఎస్.సంజీవరావు, జోపిటర్స్, కొమ్మిరెడ్డి గోపన్న, భావన్న, వెంకటరమణమూర్తి, నాయన ఇక్కడి విద్యార్థులే. 1890లో పిఠాపురం రాజు మరణించగా ఆయన కుమారుడు రావు వెంకటకుమార మహీపతి సూర్యారావు బహద్దూర్ 1926లో కళాశాల బాధ్యతలు చేపట్టారు. ఆయన హయాంలోనే కళాశాల ఫస్ట్‌గ్రేడ్ డిగ్రీ కళాశాలగా మార్పుచెందింది. 1952లో ప్రభుత్వ ఆధీనంలోకి వచ్చింది. 1984 మార్చిలో కళాశాల శతజయంతి ఉత్సవాన్ని జరుపుకున్నారు. రెండురోజులపాటు జరిగిన ఈ ఉత్సవాలకు అప్పటి ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు ముఖ్యఅతిథిగా హాజరుకావటం విశేషం. ఇక్కడి విద్యార్థులు దేవులపల్లి కృష్ణశాస్త్రి, బోయిభీమన్న, ఈమని శంకరశాస్త్రి, బీవీఆర్ మోహన్‌రెడ్డి పద్మ పురస్కారాలు అందుకోగా ఇక్కడ విద్యనభ్యసించిన సుభాష్‌బాబు రాష్ట్రపతి అవార్డు అందుకున్నారు. ప్రస్తుతం ఈ కళాశాలలో రెండువేలమంది విద్యార్థులు, 110 మంది అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పనిచేస్తున్నారు. నాడు రాజావారి సాయానికి నేడు పూర్వ విద్యార్థుల చేయూత తోడై కళాశాల అభివృద్ధి బాటలో నడుస్తోంది.

ఆసియా ఖండంలోనే
తొలి మహిళా పాలిటెక్నిక్ కళాశాల

1956లో మొట్టమొదటగా జగన్నాథపురం ప్రాంతంలో బాలురకు ఆంధ్రా పాలిటెక్నిక్ కళాశాలను స్థాపించగా ఆసియా ఖండంలోనే తొలిసారిగా 1961లో కాకినాడలో మహిళా పాలిటెక్నిక్ కళాశాల (జీపీటీ)ను స్థాపించారు. సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్, ఆటోమొబైల్ ఇంజినీరింగ్ విభాగాలు ఏపీటీలో ఏర్పాటు చేయగా, సివిల్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్‌తోపాటు ఆర్కిటెక్చర్, ఫార్మసీ కోర్సులను జీపీటీలో ఏర్పాటు చేశారు.



జేఎన్టీ యూనివర్సిటీ

మదరాసు రాష్ట్రంలో భాగంగా 1946లో 110 ఎకరాల సువిశాల మామిడితోటలో జేఎన్టీయూ ఇంజినీరింగ్ కళాశాల స్థాపించారు. ఇక్కడ పీజీ కోర్సులను 1971లో ప్రారంభించారు. నేటికి సుమారు 30పీజీ కోర్సులు ఉన్నాయి. బీటెక్, ఎంటెక్‌లో మొత్తం 1500 మంది విద్యార్థులు చదువుతున్నారు. ప్రభుత్వ ఇంజినీరింగ్ కళాశాలగా ఉన్న ఈ కళాశాల 1972లో జవహర్ లాల్ టెక్నాలాజికల్ యూనివర్సిటీకి అనుబంధ కళాశాలగా మారగా 2009లో వర్సిటీగా ఆవిర్భవించింది.

లాజిస్టిక్ వర్సిటీ వస్తోంది...

విద్యాభివృద్ధిలో కాకినాడ అగ్రగామిగా రాణిస్తోంది దేశవిదేశాల్లో కాకినాడ విద్యార్థులు గుర్తింపు తెచ్చుకుంటున్నారు. కాకినాడలో ఒకే ఒక్క యూనివర్సిటీ జేఎన్టీయూకే. ఇటీవల ప్రభుత్వం లాజిస్టిక్ యూనివర్సిటీని కూడా నెలకొల్పేందుకు సిద్ధమైంది. వచ్చే ఏడాది నుంచి డిగ్రీస్థాయి కోర్సులు కూడా పెట్టేందుకు కార్యాచరణ సిద్ధం చేస్తోంది.

అభివృద్ధి ప్రణాళిక చెప్పి.. ఓట్లు అడగాలి



ఓటేద్దాం రండి

ఓటున్న మారాజుకు కోటి దండాలంటూ ఈ వారం రోజులూ కార్పొరేటర్ పదవికి పోటీచేస్తున్న అభ్యర్థులు డివిజన్లలో ఓటర్లందరి మీద 'దండాల' యాత్ర సాగిస్తారు. పన్నెండేళ్లుగా నగర పాలక సంస్థకు ఎన్నికలు లేక మొహం వాచిపోయిన ఓటరుకు, అభ్యర్థికి కూడా ఇప్పుడు పండగే. మీ దండానికి నాలుగు దండాలంటూ బరిలో ఉన్న నలుగురు అభ్యర్థులకూ అభయ హస్తం ఇవ్వడంతో సరిపుచ్చకూడదు. పోటీ చేస్తున్న డివిజన్ గురించి వీరికున్న అవగాహన ఏ పాటిది?, అక్కడున్న సమస్యలకు ఎలాంటి పరిష్కారాలున్నాయి? వచ్చే అయిదేళ్లలో నిర్వహించే కార్యకలాపాలెలా ఉంటాయి. వంటి విషయాలపై ఓటరుకు స్పష్టమైన హామీ ఇవ్వాలి. ఈ కోణంలో డివిజన్ ఎన్నికల ప్రణాళిక తయారుచేసి కరపత్రం రూపంలో ఓటర్లందరికీ అందించాలి. డివిజన్లలో ఉండే పౌర సంఘాలు, కాలనీ సంక్షేమ సంఘాలవారు ప్రచార ఘట్టం ముగిసేలోగా పోటీ చేసే అభ్యర్థులందరితో ఉమ్మడి వేదిక ఏర్పాటు చేసి, వారి కార్యాచరణ ప్రణాళిక వివరించమనాలి. దీనిని బట్టి ఓటర్లు తమ సత్తాను ఓటు రూపంలో తెలుపుతారు.

-గొడవర్తి సత్యమూర్తి
-న్యూస్‌టుడే, గాంధీనగర్



అంతర్జాలంతో అభివృద్ధికి అడుగువేస్తా...



నేను గానీ మేయరైతే... ప్రతి ఒక్కరికీ అంతర్జాల సేవలపై అవగాహన కల్పిస్తాను. ఎందుకంటే ప్రస్తుతం అందరికీ ఏ చిన్న సమస్య ఉన్నా అంతర్జాలమే ఆసరా అవుతోంది. ప్రభుత్వ సేవల పరంగా ఇబ్బందులున్నా పూర్తిస్థాయిలో పరిష్కారమయ్యేలా అంతర్జాల సేవలను అభివృద్ధి చేస్తాను. శభాష్ అనిపించుకుంటాను.

-గోవ లక్ష్మి

సేవకురాలిగా ముందుంటా...



అయిదేళ్ల పాలనలో ఏ పనులు చేస్తామని ప్రజలు మమ్మల్ని నమ్మి గెలిపిస్తారో అవన్నీ పూర్తిచేస్తాను. సమస్యల పరిష్కారం కోసం నా వద్దకు పరుగులు పెట్టాల్సిన పనిలేకుండా నిత్యం డివిజన్ కౌన్సిలర్ల సాయంతో స్థానిక ఇబ్బందులు తెలుసుకుని పరిష్కరించే ప్రయత్నం చేస్తూనే ఉంటాను. ప్రజలకు సేవకురాలిగా ముందుండి వాళ్లను అభివృద్ధి పథంలో తీసుకెళ్తాను.

-శిరీష

నాయకుడంటే ఎంటో చూపిస్తా...




నేను మేయర్ అయితే... నాయకుడంటే ఎలా ఉండాలో చూపిస్తాను. నోటుకు అమ్ముడుపోకుండా ప్రజలను చైతన్యపరిచే కార్యక్రమాలు నిర్వహిస్తాను. ప్రజాప్రతినిధులను సమస్యలపై ప్రశ్నించేందుకు ప్రజలు భయపడుతున్న రోజులివి. ఈ పరిస్థితి లేకుండా ఎప్పటికప్పుడు ప్రజలతో మమేకమవుతూ వారి సమస్యలు తెలుసుకుంటూ పరిష్కరిస్తాను.

-ధర్మరాజు

కాకినాడ నగరపాలక సంస్థలో పోటీలో ఉన్న కొందరు అభ్యర్థులు చేతిలో సమయానికి చిల్లిగవ్వకూడా లేదే అని బాధపడుతూ అప్పులోళ్లను వెతుక్కునే యాతనలో ఉన్నారు. మరికొందరికి ఈ ఆలోచనే చేయాల్సిన అవసరం లేదు. ఉన్న వారం రోజులు ప్రచారం బాగా చేసుకుంటే చాలు. ఈ ఎన్నికల బరిలో ప్రధాన పార్టీల నుంచి కొందరు కుబేరులు పోటీకి నిలిచారు. మరోవైపు పలువురు సామాన్యులు స్వతంత్రులుగా పోటీ చేస్తున్నారు. ఎవరి అదృష్టం ఏమిటో ఓటరే నిర్ణయించాలి.

కుచేలులు x కుబేరులు

పోటీలో ఏడుగురు కోటీశ్వరులు



న్యూస్‌టుడే, కాకినాడ కలెక్టరేట్

ఈ ఎన్నికల్లో 241 మంది అభ్యర్థులు ప్రధాన పార్టీలు, స్వతంత్రులుగా పోటీ చేస్తున్నారు. వీరు తమ నామపత్రాల్లో ఆస్తులు, అప్పుల వివరాలు అఫిడవిట్ రూపంలో సమర్పించారు. వీరిలో కొంత మంది కోటీశ్వరులు, లక్షాధికారులు కాగా... మరికొందరికి సొంత ఇల్లు కూడా లేదు. ఎక్కువ మంది అభ్యర్థులు సొంత ఆస్తులు లేనివారే పోటీలో ఉన్నారు. లక్షాధికారులు 35 శాతం మంది వరకూ బరిలో ఉన్నారు. అర్ధకోటీశ్వరులు 10 శాతం మంది మాత్రమే. కార్పొరేటర్‌గా సేవలు అందించాలని ఉవ్విళ్లూరుతున్న అభ్యర్థుల్లో చాలా మంది అప్పులు చేసి, తమ అదృష్టాన్ని పరీక్షించుకోవాలని బరిలో నిలిచారు. ఈ ఎన్నికల బరిలో నిలిచిన వారిలో ఏడుగురు కోటీశ్వరులున్నారు. వీరంతా ప్రధాన పార్టీలకు చెందినవారే. వీరు అఫిడవిట్‌లో తమ చర, స్థిర ఆస్తులను వెల్లడించారు.

ఇదీ పరిస్థితి

8వ డివిజన్ నుంచి పోటీలో నిలిచిన ఓ అభ్యర్థి తన ఆస్తులతో పాటు కుటుంబ సభ్యుల ఆస్తులను రూ.కోటి పైగా చూపారు. 22వ డివిజన్‌లో అభ్యర్థి ఒకరు చర, స్థిర ఆస్తులను రూ.2 కోట్ల వరకూ చూపారు. 29వ డివిజన్ నుంచి పోటీలో ఉన్న ఓ అభ్యర్థి చర, స్థిర ఆస్తులను రూ.కోటి వరకూ చూపారు. 30వ డివిజన్ నుంచి పోటీలో ఉన్న అభ్యర్థి తన, కుటుంబ సభ్యుల చర, స్థిర ఆస్తులను రూ.8.60 కోట్ల వరకూ చూపారు. 38వ డివిజన్ నుంచి పోటీలో ఉన్న అభ్యర్థి తను, తన కుటుంబ సభ్యుల చర, స్థిర ఆస్తులను రూ.కోటి వరకూ చూపారు. 40వ డివిజన్ నుంచి పోటీలో అభ్యర్థి తను, తన కుటుంబ సభ్యుల చర, స్థిర ఆస్తులను రూ.3.70 కోట్ల వరకూ చూపారు. 46వ డివిజన్ నుంచి పోటీలో ఉన్న అభ్యర్థి తను, తన కుటుంబ సభ్యుల చర, స్థిర ఆస్తులను రూ.1.80 కోట్ల వరకూ చూపారు.

27 మంది ఆదాయ పన్ను చెల్లిస్తున్నారు

ఎన్నికల బరిలో ఉన్న 27 మంది అభ్యర్థులు ఆదాయ పన్నుల శాఖకు పన్నులు చెల్లిస్తున్న జాబితాలో ఉన్నారు. వార్షిక ఆదాయం రూ.2.50 లక్షలు పైబడిన వారు ఆదాయపన్ను శాఖకు పన్నులు చెల్లించాలి. ఈ నిబంధన ప్రకారం ప్రస్తుతం పోటీలో నిలిచిన వారిలో 27 మంది ఆదాయపన్ను చెల్లిస్తున్నారు.

ఇదీ ఓటు విలువ



భారతదేశంలో 1884లో స్థానిక సంస్థలకు, 1892లో ప్రాంతీయ మండళ్లకు జరిగిన ఎన్నికల నుంచే దేశంలో ఎన్నికల భావన మొదలైంది. ఆంగ్లేయుల హయాంలో 1937లో నిర్వహించిన ఎన్నికల్లో కేవలం 14 శాతం మందికే ఓటు హక్కు ఉండేది. పన్ను చెల్లింపుదారులు, సంపన్నులు, విద్యావంతులకే ఓటు వేసే అవకాశం ఉండేది. తర్వాత కూడా 21 ఏళ్లు నిండినవారికే ఓటు హక్కు కల్పించారు. ప్రస్తుతం 18 ఏళ్లు నిండితే చాలు... ఓటు హక్కు పొందండని ప్రచారం చేసి మరీ ఇస్తున్నారు. అంటే.. ఒకప్పుడు ఓటు వేద్దామన్నా అందరికీ అవకాశం లేదు. ఇప్పుడు అవకాశం ఉన్నా పలువురు పోలింగ్ కేంద్రానికి వెళ్లడానికే రకరకాల కారణాలు చూపుతున్నారు. ఈసారైనా మన హక్కును మనం సద్వినియోగం చేసుకుందాం. చక్కటి అభ్యర్థులను ఎన్నుకుని ప్రజాస్వామ్యం పది కాలాలు పరిఢవిల్లేలా చేద్దాం.

ప్లీజ్.. ప్రచారానికి అనుమతివ్వండి

ఒక పక్క ఎన్నికల ప్రచారం ఊపందుకుంది.. కొందరు అభ్యర్థులు ముందుగానే మైకుల ద్వారా ప్రచారానికి ఆటోలకు అనుమతులు తీసుకున్నారు. కొందరు అభ్యర్థులు ఇప్పుడు అనుమతి కోసం నగర పాలక సంస్థ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారు. అభ్యర్థులు ప్రచారం నిర్వహించటానికి ఆటోలు తిప్పాలంటే అనుమతి తప్పనిసరి. దీంతో అనుమతుల కోసం కౌన్సిల్ హాలు వద్ద అభ్యర్థుల బంధువులు నిరీక్షిస్తున్నారు. ఇప్పటి వరకూ 110 మంది అభ్యర్థులకు ప్రచారానికి ఆటోలు వినియోగించటానికి అనుమతులు ఇచ్చారు. ఇంకా అనేక మంది అభ్యర్థులు దీని కోసం ఎదురుచూస్తున్నారు. నగరపాలక సంస్థ కౌన్సిల్ హాలు వద్ద ఏర్పాటు చేసిన కేంద్రంలో సిబ్బంది సరిపోక అనుమతి తీసుకోటానికి గంటల తరబడి నిరీక్షిస్తున్నారు. మరో వారం రోజుల్లో ప్రచారం ముగియనుంది. దీంతో హైరానా చెందుతున్నారు. ఆటో అనుమతి కావాలంటే వాహనం రిజిస్ట్రేషన్ పత్రాలు, డ్రైవర్ లైసెన్స్, అభ్యర్థి, ఆటో డ్రైవర్ ఆధార్ నకళ్లు సమర్పించాల్సి ఉంటుంది. వీటిని తీసుకు వస్తేనే అనుమతులు ఇస్తున్నారు. ఇక మైకు అనుమతి కావాలంటే డీఎస్పీ కార్యాలయానికి వెళ్లాల్సిందే. ఆటో, మైక్‌కు అనుమతులు ఒక్కచోటే ఇస్తే ఇబ్బందులు ఉండేవి కావు. ఇప్పటికైనా సరిచేయాల్సిన అవసరం ఉంది.

-న్యూస్‌టుడే, కాకినాడ కలెక్టరేట్

ఓటుతో... నగరాభివృద్ధికి స్వాగతిద్దాం..



మహాత్ముడు నడయాడిన మన నగరం
పునీతమై పులకించి ప్రణామమంది...
నాటి నాయకుల త్యాగఫలం
ప్రజాస్వామ్యానికి స్వేచ్ఛావాయువైంది...
స్వాతంత్ర్య సమరయోధుల కృషిఫలం
మన నగర వైభవానికి ప్రగతిశీలమైంది...
త్యాగధనుల శాంతినినాదం
ప్రజాస్వామ్యానికి విజయపథమైంది
కుట్రలూ, కుతంత్రాల
రాజకీయ శక్తుల్ని తరిమేద్దాము...
నీతి, న్యాయం రూపుదాల్చిన
ఉత్తమ నాయకుడ్ని ఎన్నుకుందాం
అమ్యూలమైన ఓటు హక్కు వినియోగించుకుని
ఆదర్శ నాయకుడ్ని గెలిపిద్దాం
నగర వాసులుగా భాగస్వాములై
నగర ప్రగతికి సాకారమవుదాం...
రేటు.. నోటు.. సంస్కృతిని
అంతమొందించి..
ఓటుతో నగరాభివృద్ధికి స్వాగతిద్దాం....

-పి. సూర్యకుమారి
-న్యూస్‌టుడే, గాంధీనగర్

రారండోయ్... వేడుక చేద్దాం

ఏడేళ్ల సుదీర్ఘ విరామం తర్వాత నగరపాలక సంస్థ పాలకవర్గం కొలువు దీరనుంది. నగరంలో ఎక్కడ చూసినా ఇదే సందడి. ఇందులో నగర వాసులుగా మీ భాగస్వామ్యమే ప్రధానం. ఓటు హక్కు మీరు వినియోగించుకోవడమే కాదు... హక్కు ఉన్న ప్రతి వ్యక్తీ వినియోగించుకునేలా ఉత్సాహం కలిగించాలి. ఆలోచన రేకెత్తించాలి. అందుకు మీరు చేయాల్సిందల్లా ఒక్కటే... మంచి నినాదాలు... చక్కటి కవితలు... కాకినాడ గత వైభవాన్ని చాటే ఫొటోలు(చిత్రాలు)... ఏమున్నా మాకు పంపండి. అందులో బాగున్నవి ప్రచురిస్తాం.

మా చిరునామా:
కాకినాడ కార్పొరేషన్ ఎన్నికలు,
ఈనాడు కార్యాలయం, హుకుంపేట, రాజమహేంద్రవరం
ఈ మెయిల్ ఐడీ:
egdesk@eenadu.net




స్పీడు పెరిగింది...
సైకిల్ తొక్కుతున్న తోట నరసింహం



కాయ్ కాయ్... కొబ్బరికాయ్...
టూటౌన్ కూడలిలో 35వ డివిజన్ స్వతంత్ర అభ్యర్థి దూసర్లపూడి రమణరాజు ప్రచారం



మీరూ.. మేమూ భాయి.. భాయి:
26వ డివిజన్ తెదేపా కార్యకర్తతో వైకాపా అభ్యర్థి కరచాలనం



ప్రభూ... నన్ను గెలిపించు...
ఏసుక్రీస్తును ప్రార్థిస్తున్న ఆరో డివిజన్ తెదేపా అభ్యర్థి బండి సత్యనారాయణ



'గుర్తు' పట్టారా...
కాకినాడ నగరపాలక ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థి ఉంగరం గుర్తు ప్రచారంలో ఇలా..



సరదాకే సైకిల్ సవారీ
3వ డివిజన్ వైకాపా అభ్యర్థి గుర్రాల వెంకటేష్ సైకిల్ తొక్కుతూ ప్రచారం



హాయ్ ఫ్రెండ్స్... ఎన్నికల వేడి బాగా పెరిగిపోతుంటే... మరోవైపు రోజంతా కురిసిన వరుణుడి ప్రశాంత జల్లులను ఆస్వాదించే పనిలో పడింది మన నగరం. ఆ వాతావరణానికి తగ్గట్టు మన కార్పొరేషన్ ఎఫ్‌ఎంలోనూ పాటల వర్షం కురిపిద్దామా మరి.

టాటా చెప్పాలోయీ... వెల్‌కం అనాలోయీ... అని అభ్యర్థులు, వారి వెనక కార్యకర్తలు ఆలపిస్తూ ప్రచారంలో ముందుకెళ్తున్నారు. నిన్నమొన్నటి దాకా సాగిన లైఫ్‌స్టైల్‌కు టాటా చెప్పేసి ఎన్నికల బరిలో అంతా దూకేశారు. ఉదయం ఆలస్యంగా లేచి.. రాత్రి త్వరగా కునుకు తీసే పలువురు ప్రస్తుతం తెల్లారే సరికి డివిజన్లలో ప్రత్యక్షమవుతున్నారు. వీధివీధి తిరుగుతూ ప్రచారంలో తలమునకలై రాత్రి బాగా పొద్దుపోయాక ఇల్లు చేరుతున్నారు.

శనివారం రోజంతా నగరంలో ప్రధాన పార్టీల సమావేశాలు, నాయకుల ప్రచారాలు జరిగాయి. దీంతో పలువురు వ్యాపారులకు ఏదో పండగ వచ్చినట్లే అనిపించింది. టీ, టిఫిన్లు, భోజనాలకు వచ్చేవారితో దుకాణాలు కళకళలాడాయి. ఇదంతా చూసి వ్యాపారులు... **మళ్లీ మళ్లీ... ఇది రానీ రోజు...** అంటూ మనసులో తెగ సంతోషపడ్డారు. ఏం పర్వాలేదు లెండి... ఇది మళ్లీ వచ్చే రోజే. ఈ నెల 29 వరకు ఇంకా సందడి ఉందిలెండి.

అభ్యర్థే గట్టిగా... పగలబడి నవ్వగా... ఓటర్లే కాసేపు కంగారు పడ్డారే... మరేం లేదండి... నగరంలో ప్రచారాలు హోరెత్తుతున్నాయి. ఏ వీధి చూసినా జెండాలు.. గుర్తుల గోలే. ఓటర్లను ప్రసన్నం చేసుకోవడానికి... తమ కోసం చెప్పుకొనేందుకు అభ్యర్థులు తెగ తాపత్రయ పడుతున్నారు. ఈ నాలుగు రోజులే అన్నట్టు మోము మీద కృత్రిమ నవ్వులు పూయిస్తున్నారు. ఇదంతా కాస్త కొత్తగా ఉండి ఓటరు మారాజు కంగారు పడుతున్నాడు.

స్వప్న వేణువేదో సంగీతమాలపించే.. సుప్రభాత వేళ శుభమస్తు గాలి వీచే... ఈ పాట ఎందుకు గుర్తొచ్చిందంటే... ఇంతకుముందు నగరానికి 'కౌసల్యా... సుప్రజా రామా పూర్వా సంధ్యా ప్రవర్తతే' అనే భక్తిపూర్వక సుప్రభాతంలో తెల్లారేది. గత కొద్ది రోజులుగా మేలు కొలుపు మారిపోయింది. మీ అభిమాన నాయకుడికే ఓటేయండి... ఫలానా గుర్తుపై ఓటేసి తప్పక గెలిపించండి' అంటూ బాకాలు బా మంటూ మోగుతున్నాయి. ఇదేం గోలరా నాయనా అంటూ నగరవాసి ఉలిక్కిపడుతున్నాడు.

ఫ్రెండ్స్.. బాగున్నాయా... ఈ రోజు విశేషాలు. మరిన్ని సరదా.. సరదా పాటలు.. నవ్వించే మాటల మూటలతో మళ్లీ కలుద్దాం... అంతకు సెలవా మరి.

-మీ తోటరాముడు

సాధనలేకుండా విజయాన్ని కోరుకోవడం, ఎండమావిలో నీటికై ఆశించడమే
– గాంధీజీ



జతను పట్టుకోండి

ఇక్కడున్న తెలుగు పదాల జంట పదాల్ని గడుల్లో రాయగలరా?

1. ఇరుగూ
2. తాడో
3. చదువూ
4. ఊరూ
5. అందం
6. చీకూ

- ఎ. శోభాదేవి, హైదరాబాద్

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

● Prison = చెరసాల ● ఆది = మొదలు

నవ్వుల జల్లులు!

టీచర్: రవీ! ఒక నోట్‌బుక్‌లో చేతి రాత బాగుంది. మరో దాంట్లో అక్షరాలన్నీ అర్థం కాకుండా ఉన్నాయేం?
రవి: మా అన్న కన్నా మా అక్క బాగా రాస్తుంది టీచర్!
- పి.వి.రమణకుమార్, చిలకలూరిపేట

బిట్టు: నాకు వంద రూపాయలు దొరికాయోచ్...
చింటు: ఆ వంద నాదే...
బిట్టు: నాకు దొరికింది రెండు యాభై రూపాయల నోట్లు...
చింటు: అవునా! నా నోటు కింద పడినప్పుడు రెండు ముక్కలై ఉంటుందిరా!
- బి.రామారావు, నిజామాబాద్



చిలిపి ప్రశ్న

బస్సులో టిక్కెట్టు లేకుండా ప్రయాణించేదెవరు?
- వాడపర్తి, నవచరణ్ రాయుడు, గొల్లలవలస

ఏమిటిది?

ꓤOOD

పదాల అమరికను బట్టి వచ్చే పదబంధాన్ని కనిపెట్టగలరా?

ఇటలీ

పిజ్జాలంటే మనకెంతో ఇష్టం కదా! మరి పిజ్జాలు ఎక్కడ పుట్టాయో తెలుసా? ఇటలీలో. అంతేకాదు ఇటలీలో మరెన్నో ప్రత్యేకతలున్నాయి. అవేంటో చదివేద్దాం రండి!



దేశం: ఇటలీ
రాజధాని: రోమ్
జనాభా: 6,05,99,936
విస్తీర్ణం: 3,01,338 చదరపు కిలోమీటర్లు
భాష: ఇటాలియన్
కరెన్సీ: యూరో

అందమైన నగరాలూ... నోరూరించే పిజ్జాలూ!



■ ఇటలీ... ఐరోపాలోని ఓ ప్రముఖ దేశం. మధ్యధరా సముద్రపు మధ్యభాగంలో ఉంటుంది. ఫ్రాన్స్, స్విట్జర్లాండ్, ఆస్ట్రియా, స్లొవేనియా, సాన్ మారినో, వాటికన్ సిటీ దేశాల సరిహద్దుల్ని పంచుకుంటుందీ దేశం.

■ ఇటలీ అనేపేరు ఇటాలియా నుంచి వచ్చింది. దీనర్థం 'పశువుల నేల'.

జెండా: ఆకుపచ్చ రంగు దేశంలోని మైదానాలకు, పర్వతాలకు గుర్తు. తెలుపు ఆల్ప్ పర్వతాలపై ఉన్న పొగ మంచుకూ ఎరుపు రంగు ఇటాలియన్ స్వాతంత్ర్య పోరాటాలకు సూచికలు.







విదేశం... విశేషం!



■ రోమ్, నప్లెస్, మిలాన్ ఈ దేశంలోని అందమైన నగరాలు. పీసా, వెనిస్ అందమైన నగరాలకు పెట్టింది పేరు. ఇక్కడి 'లీనింగ్ టవర్ ఆఫ్ పీసా' గొప్ప పర్యాటక ప్రాంతం.

■ ఈ దేశ రాజధాని రోమ్ నగరాన్ని క్రీస్తు పూర్వం 753లో కనుగొన్నారు.

■ దీనికి 'బెల్ పెసె' అని పేరు. దీనర్థం అందమైన దేశం.

■ ఇటలీ మొత్తంలో మూడు వేలకుపైగా మ్యూజియాలుంటాయి.

■ ఇక్కడ ఎలివేటర్ల సంఖ్య చాలా ఎక్కువ. అందుకే అత్యధికంగా ఎలివేటర్లు ఉన్న దేశంగా గిన్నిస్ రికార్డు ఉంది.

■ ప్రపంచం మొత్తంలో ప్రముఖ ఫ్యాషన్ డిజైనర్ల సంఖ్య ఇక్కడే ఎక్కువ.

■ ఈ దేశంలో 17 సంఖ్యను దురదృష్ట సంఖ్యగా భావిస్తారు. అందుకే హోటళ్లలో, పేద్ద భవంతుల్లో ఈ నెంబరు కనిపించదు.

■ వెనిస్‌లో దాదాపు 400 పాదచారుల వంతెనలున్నాయి.

■ ప్రపంచంలోనే పురాతనమైన విశ్వవిద్యాలయాల్లో ఒకటైన రోమ్ విశ్వవిద్యాలయాన్ని 1303లో ఏర్పాటు చేశారు.

■ మనకు జ్వరం వచ్చినప్పుడు పరీక్షించే 'థర్మామీటర్' తెలుసుగా. ఆ పరికరాన్ని కనిపెట్టింది ఈ దేశానికి చెందినవారే. దీంతో పాటు పియానో, వయోలిన్, టెలిఫోన్ వంటివీ కనిపెట్టారు.

■ పర్యాటకులు ఎక్కువగా సందర్శించే దేశాల్లో ఇటలీ అయిదో దేశం. ఏటా అయిదు కోట్ల మంది సందర్శిస్తారు.

■ ఇక్కడి 'లాట్స్‌చ్‌బెర్గ్ బెసె టన్నెల్' ప్రపంచంలోనే పొడవైన సొరంగాల్లో ఒకటి. స్విట్జర్లాండ్, ఇటలీలను కలుపుతూ ఉంటుంది. దీని నిర్మాణానికే దాదాపు 17 ఏళ్ల సమయం పట్టిందట.


■ దేశం మొత్తంలో ఐదు భాగాల్లో నాలుగో వంతు పర్వతాలే ఉంటాయి. ప్రఖ్యాత ఆల్ప్ పర్వత శ్రేణి ఆస్ట్రియా నుంచి ఇటలీ మీదుగా వ్యాపించి ఉంది.

మేధావుల మెదడు పెద్దదా?

ఎందుకు? ఏమిటి? ఎలా?

ప్రశ్న: సామాన్యులకన్నా మేధావుల మెదడు బరువుగా ఉంటుందా?
- సీఏ పద్మనాభరావు, విజయనగరం

జవాబు: మెదడు బరువు, పరిమాణం మాత్రమే మేధావులవడానికి కారణమని చెప్పలేం. దీని పరిమాణం ఎక్కువగా ఉన్న డాల్ఫిన్లు, తిమింగలాలు చాలా తెలివిగలవి. కాని మెదడు పరిమాణం తక్కువగా ఉండే కాకులూ తెలివైనవే. ఆల్బర్ట్ ఐన్‌స్టీన్ వంటి మేధావుల మెదడు పరిమాణాన్ని కొలిచారు. కాని వారి మెదడు పరిమాణం, బరువుకు; వారి తెలివికి ఎలాంటి సంబంధం కనిపించలేదు. ఒక అధ్యయనంలో ఐన్‌స్టీన్ మెదడులో మామూలుగా ఉండాల్సిన వాటికన్నా గ్లియల్ సెల్స్ ఎక్కువగా ఉన్నాయని శాస్త్రజ్ఞులు కనుగొన్నారు. మెదడులో నాడీ కణాలకన్నా ఈ గ్లియల్ సెల్స్ 90శాతం ఎక్కువగా ఉంటాయి. ఈ కణాలు ఒక వ్యక్తి మేధాసంపత్తికి, ఊహా శక్తికి మూలాలు.



ఇవి నాడీకణాలకు ఆధారంగా ఉంటాయి. వాటికి రక్షణ కల్పిస్తాయి. మరికొన్ని అధ్యయనాల వల్ల తెలిసిందేమంటే మేధావులకు నాడీ సంబంధ అనుసంధానాలు చాలా పొడవుగా, మెదడులోని ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి చాలా దూరంలో కలిపి ఉంటాయి. కానీ మెదడుకు సంబంధించిన ఏ ఒక్క ధర్మం వల్లనో వారు తెలివైనవారయ్యారన్న విషయం ఇంత వరకు తేలలేదు. నిరంతర కృషి, పట్టుదల, కష్టపడి పనిచేసేతత్వం కూడా ఒక వ్యక్తి యొక్క మేధా సంపత్తిని నిర్ధరిస్తాయి. వాటి కోసం బరువైన పెద్ద మెదడు ఉండాల్సిన అవసరం లేదు.
- ప్రొ॥ ఈ.వి. సుబ్బారావు, హైదరాబాద్

జవాబులు: **జతను పట్టుకోండి:** 1. పొరుగూ 2. పేడో 3. సంధ్య 4. వాడా 5. చందం 6. చింతా **ఏమిటిది:** Back door **చిలిపిప్రశ్న:** డ్రైవరు, కండక్టరు!

అన్నవరంలో 'సౌర'వెలుగులు

- సత్యగిరిపై రూ. 4.50 కోట్లతో ఒక మెగావాట్ సోలార్ పవర్‌ప్లాంటుకు పరిపాలనా అనుమతులు
- ఎన్.ఆర్.ఇ.డి.సి.ఎ.పి. పర్యవేక్షణలో ఏర్పాటుకు ఆదేశాలు



విద్యుత్తు కాంతుల్లో అన్నవరం దేవస్థాన ప్రాంగణం

న్యూస్‌టుడే, అన్నవరం

అన్నవరం దేవస్థానంలో పూర్తి స్థాయిలో సౌర విద్యుత్తును వినియోగంలోకి తీసుకురావడానికి చురుగ్గా చర్యలు తీసుకుంటున్నారు. ఇందులో భాగంగా సత్యగిరిపై ఒక మెగావాట్ సోలార్ పవర్ ప్లాంటు ఏర్పాటుకు దేవాదాయశాఖ నుంచి పరిపాలనా అనుమతులు వచ్చాయి. ఎన్.ఆర్.ఇ.డి.సి.ఎ.పి.(న్యూ అండ్ రెన్యూవబుల్ ఎనర్జీ డవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ లిమిటెడ్) పర్యవేక్షణలో టెండర్లు పిలవడం, తదుపరి చర్యలు తీసుకోవాలని ఆదేశాల్లో పేర్కొన్నారు. రూ.4.50 కోట్ల దేవస్థానం నిధులతో నిర్మించే ఒక మెగావాట్ సోలార్‌ప్లాంటు ద్వారా దేవస్థానానికి విద్యుత్తు బిల్లుల వ్యయం గణనీయంగా తగ్గడంతోపాటు ఆదాయం కూడా వచ్చే పరిస్థితులున్నాయి. ప్రస్తుతానికి దేవస్థానంలో విద్యుత్తు అవసరాలకు 600 కేవీఏ డిమాండ్ ఉండగా ప్రస్తుతం సరాసరి నెలకు 450-550 కె.వి.ఎ. విద్యుత్తును వినియోగిస్తున్నారు. ఒక మెగావాట్ సోలార్ ప్లాంటు ఏర్పాటు చేస్తే దేవస్థానం అవసరాలకు పోగా ఇంకా సుమారు 20-30శాతం(200-300 కె.వి.ఎ.) విద్యుత్తు మిగులు రానుంది. ప్లాంటును గ్రిడ్‌కు అనుసంధానం చేయడం ద్వారా ఏపీఈపీడీసీఎల్ ఉపకేంద్రానికి మిగులు విద్యుత్తును తరలించి పంపిణీ సంస్థ ద్వారా ఆదాయం కూడా సమకూరుతుందని అధికారులు చెబుతున్నారు. ప్రస్తుతం ఏడాదికి సుమారు రూ.1.20 కోట్ల మేర విద్యుత్తు బిల్లులు చెల్లిస్తున్నారు. రూ.4.50 కోట్లతో సోలార్‌ప్లాంటు ఏర్పాటు చేసి వినియోగంలోకి తీసుకు రావడం వల్ల విద్యుత్తు వినియోగం ఖర్చులు పూర్తిగా ఉండవని, నాలుగేళ్ల వ్యవధిలో పెట్టుబడి మొత్తం వచ్చి, ఆ తర్వాత నుంచి పూర్తి స్థాయిలో మిగులు ఉంటుందని అధికారులు పేర్కొంటున్నారు. సోలార్ ప్లాంటును సత్యగిరిపైనే నిర్మాణం చేయాలని ముందుగా అధికారులు ప్రణాళిక చేశారు. కానీ సత్యగిరిపై కాకుండా కొండ దిగువున, లేదంటే చెందుర్తిలోని దేవస్థాన స్థలంలో ఏర్పాటు చేయాలని గతంలో దేవదాయశాఖ ఉన్నతాధికారులు సూచించారు. చివరకు దేవస్థానం ముందుగా ప్రణాళిక చేసినట్లుగానే సత్యగిరిపైనే నిర్మాణం చేసేందుకు అనుమతులు వచ్చాయి. దాంతో సుమారు 5 ఎకరాల స్థలంలో నిర్మించనున్నారు.

ఆన్‌లైన్‌లో భవన నిర్మాణ అనుమతులు

గుడా ఛైర్మన్ గన్ని కృష్ణ

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: గోదావరి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ(గుడా) పరిధిలో గల గ్రామాలలో భవన నిర్మాణ అనుమతులకు సాఫ్ట్‌వేర్ సిద్ధమైందని ఆ సంస్థ ఛైర్మన్ గన్ని కృష్ణ తెలిపారు. సోమవారం నుంచి గుడా ఆధ్వర్యంలో భవన నిర్మాణ అనుమతులను ఆన్‌లైన్ ద్వారా జారీ చేస్తారని తెలిపారు. కాకినాడ గుడా కార్యాలయంలో శనివారం ఆయన విలేకరుల సమావేశంలో ఈ విషయాన్ని వెల్లడించారు. గుడా పరిధిలో గల 26 మండలాలకు చెందిన ప్రజలు తమ భవన నిర్మాణ అనుమతులకు లైసెన్స్డ్ సర్వేయర్లద్వారా పంచాయతీలకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. సదరు పంచాయతీ కార్యదర్శులు స్థలాలను పరిశీలించి అనుమతులకు ఆన్‌లైన్ ద్వారా గుడాకు పంపుతారన్నారు. 320 చ.మీ.లోపు భవనాలకు పంచాయతీలలో, అంతకుమించిన స్థలాల్లో నిర్మించే భవనాలకు గుడాలోను అనుమతులు ఇస్తారన్నారు. లైసెన్స్డ్ సర్వేయర్ల వివరాలను ఆయా పంచాయతీల్లో అందుబాటులో ఉంచినట్లు కృష్ణ తెలిపారు. గుడా పరిధిలో భవన నిర్మాణాలు చేపట్టే ప్రజలు, నిర్మాణదారులు విధిగా దరఖాస్తు చేసుకుని, రుసుములు చెల్లించి అనుమతులు తీసుకోవాలన్నారు. ఆన్‌లైన్ ద్వారా అనుమతులు ఇచ్చే విషయంలో మిగతా అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీల కంటే గుడా ముందంజలో ఉందన్నారు. అనుమతుల విషయంలో తమ సందేహాలను నివృత్తి చేసుకునేందుకు కాకినాడ ఎన్ఎఫ్‌సీఎల్ రోడ్డులో కాపు కల్యాణ మండపం వద్ద గల గుడా కార్యాలయాన్ని సంప్రదించాలని ఆయన కోరారు.

పాదయాత్ర చేసి తీరుతా : ముద్రగడ



కిర్లంపూడిలో ఐకాస, కాపుసంఘాల నాయకులతో కలిసి నిరసన వ్యక్తం చేస్తున్న ముద్రగడ పద్మనాభం

కిర్లంపూడి, న్యూస్‌టుడే: ప్రభుత్వం ఎన్ని ఇబ్బందులకు గురిచేసినా ఎన్ని అవాంతరాలు కల్పించినా పాదయాత్ర చేసి తీరుతానని మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం స్పష్టం చేశారు. పాదయాత్రను ఎన్నిరోజులు అడ్డుకున్నా మరుసటి రోజునే మళ్లీ ప్రారంభిస్తానని, ఒకవేళ అరెస్టు చేసి జైలుకు తరలిస్తే జైలులోనే నిరసన దీక్షను కొనసాగిస్తానని ఆయన అన్నారు. కిర్లంపూడిలో ఐకాస నాయకులు, కాపు సంఘాల నాయకులతో కలిసి ముద్రగడ శనివారం పాదయాత్రకు బయలుదేరారు. ఇంటి గేటు వద్ద పోలీసులు వారిని అడ్డుకున్నారు. దీనికి నిరసనగా ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు అక్కడే కూర్చుని నిరసన వ్యక్తం చేశారు. వివిధ జిల్లాలకు చెందిన ప్రజాప్రతినిధులు, కాపు సంఘాల నాయకులు కిర్లంపూడి చేరుకుని సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా ముద్రగడ మాట్లాడుతూ తనను కలిసేందుకు ఇతర జిల్లాల నుంచి కిర్లంపూడి వచ్చే వారిని పోలీసులు ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తనను బయటకు వెళ్లనివ్వకుండా ఎవరూ తనను కలవకుండా వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలిగిస్తున్నారని, ఇది మంచి పద్ధతి కాదని అన్నారు. ఎప్పటికైనా కాపులకు రిజర్వేషన్లు కల్పించి తీరాల్సిందేనన్నారు. ఒకవేళ ఈ ప్రభుత్వానికి కాపులకు రిజర్వేషన్లు ఇచ్చే ఉద్దేశం లేకపోతే తామే ప్రభుత్వానికి గుణపాఠం చెబుతామన్నారు. ఈ సందర్భంగా కిర్లంపూడిలో ముద్రగడను సినీ దర్శకుడు వి.వి.వినాయక్ సోదరుడు సురేంద్రకుమార్, గోపాలపురం మాజీ ఎమ్మెల్యే తానేటి అనిత, మాజీ ఎమ్మెల్సీ కోడూరి శివరామకృష్ణ, కాపు సంఘాల నాయకులు పాల్గొన్నారు.

పోరాడకుంటే జాతి మనుగడకే ముప్పు

కిర్లంపూడి: జాతికి సమస్య వచ్చినప్పుడు ఆ జాతీయులంతా రోడ్డెక్కి పోరాడకపోతే ఆ జాతి మనుగడ దెబ్బతినే పరిస్థితి ఉంటుందని మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం అన్నారు శనివారం కిర్లంపూడిలో చేపట్టిన నిరసన కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన కాపు సంఘాల నాయకులకు ఉద్యమాన్ని తీవ్రతరం చేయాల్సిన అంశాలపై ముద్రగడ దిశానిర్దేశం చేశారు. పాదయాత్రకు ప్రభుత్వం అనుమతి ఇచ్చేవరకు 13 జిల్లాలకు చెందిన కాపుసంఘాల నాయకులు చలో కిర్లంపూడి కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. ఎక్కడికక్కడ ఆందోళనలు, నిరసనలు, రాస్తారోకోలతో ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలన్నారు. ఎక్కడికక్కడ నియోజకవర్గ కేంద్రాలల్లో, మండల కేంద్రాల్లో, గ్రామ స్థాయిల్లో ఆందోళనలు, నిరసన కార్యక్రమాలు చేపట్టాలని కాపు సంఘాల నాయకులకు సూచించారు. ఉద్యమం తీవ్రరూపం దాల్చిందని, ఈ దశలో మనకెందుకులే అనే ధోరణిలో ఉంటే కాపుజాతి మనుగడ దెబ్బతినే పరిస్థితి ఉంటుందన్నారు. రిజర్వేషన్లు సాధించుకోవడమే ఏకైన లక్ష్యంగా ముందుకు సాగుదామన్నారు. ఐకాస రాష్ట్ర కోకన్వీనరు ఆకుల రామకృష్ణ మాట్లాడుతూ నిరసన కార్యక్రమాలు ఎప్పుడూ ప్రభుత్వాలకు చెప్పి చేయడం ఉండదన్నారు. ఐకాస రాష్ట్ర నాయకుడు వాసిరెడ్డి ఏసుదాసు మాట్లాడుతూ హామీలు ఇచ్చిన ప్రభుత్వం నిమ్మకునీరెత్తినట్టు వ్యవహరించడం వల్లనే కాపుజాతిలో అభద్రతా భావం నెల్కొందన్నారు. ఐకాస న్యాయవాద సంఘం నాయకుడు ఆరేటి ప్రకాష్ మాట్లాడుతూ ప్రభుత్వం చట్టాలను తన చుట్టాలుగా మార్చుకుంటుందని విమర్శించారు. కార్యక్రమంలో గోపు వెంకట్రావు, పెదపూడి బాపిరాజు, కురస బాలసుబ్రమణ్యం, కూరగాయల వెంకటరమణ, గైతు సుబ్రమణ్యం, చెక్కపల్లి సత్తిబాబు, కర్రి సత్తిరాజు, గోపు అచ్చుతరామయ్య, గౌతు స్వామి, తుమ్మలపల్లి రమేష్, సంగిశెట్టి వెంకటేశ్వరరావు, జట్టా ఏడుకొండలు తదితర నాయకులు పాల్గొన్నారు.

'మంత్రిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలి'

రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: దళితులను కించపరచిన మంత్రి ఆదినారాయణ రెడ్డిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్టీ ఐక్య ఎంప్లాయీస్ అసోసియేషన్ అధ్యక్షుడు నారాయణ డిమాండ్ చేశారు. శనివారం అంబేడ్కర్ కమ్యూనిటీ హాలులో జరిగిన అసోసియేషన్ సమావేశంలో ఆయన మాట్లాడారు. దళితులను విమర్శించడం సరికాదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడికి దీనిపై లేఖ పంపనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో దళిత సంఘాల నాయకులు టి.బాబురాజేంద్రప్రసాద్, బాబూరావు, వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అబ్బురపరుస్తున్న పొట్టి మేక



శంఖవరం న్యూస్‌టుడే : మండల కేంద్రమైన శంఖవరం లోని మహేంద్రనగర్‌లో పొట్టి మేక చూపరులను ఆకర్షిస్తోంది. పిల్లి అప్పారావు అనే వ్యక్తి వ్యాపారం నిమిత్తం నక్కపల్లి మార్కెట్టుకు మేకలను కొనేందుకు వెళ్లగా, అక్కడ దానిని చూసి ముచ్చటపడి శంఖవరం తీసుకువచ్చాడు. ఈ మేకను చూసేందుకు పలువురు ఆసక్తిగా తరలివస్తున్నారు. దీనిపై అన్నవరం పశువైద్యాధికారి ప్రసాద్‌ను వివరణ కోరగా. బ్యాక్ బెంగాల్ జాతికి సంబంధించిన మేకని, ఇది పశ్చిమ్‌బంగా, బంగ్లాదేశ్ ప్రాంతాల్లో ఉంటుందని, సామాన్యంగా నలుపు, తెలుపు మచ్చలతో చర్మం మెరుస్తూ, 15 నుంచి 16 కిలోల వరకు బరువు ఉంటుందని తెలిపారు.




ఆర్ఎంసీ ఆడిటోరియం నిర్వహించిన శిక్షణ తరగతుల్లో పాల్గొన్నవారు.. వారిని ఉద్దేశించి మాట్లాడుతున్న కలెక్టర్ కార్తికేయ మిశ్రా

ఎన్నికలు సజావుగా జరిగేలా సహకరించండి: కలెక్టర్

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: కాకినాడ నగర పాలక సంస్థకు ఈనెల 29న జరిగే ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు సహకరించాలని ఎన్నికల అధికారులు, సిబ్బందిని కలెక్టర్ కార్తికేయమిశ్రా కోరారు. స్థానిక రంగరాయ మెడికల్ కళాశాల ఆడిటోరియంలో శనివారం పీవోలు, ఏపీవోలు, ఇతర ఎన్నికల సిబ్బందికి శిక్షణ తరగతులు నిర్వహించారు. పోలింగ్ నిర్వహణ, ఈవీఎంల వినియోగం తదితర అంశాలపై అవగాహనకు నిర్వహించిన ఈ తరగతులకు కార్తికేయమిశ్రా హాజరై పలు సూచనలు చేశారు. నగర ప్రజలు తమ ఓటు హక్కును సక్రమంగా వినియోగించుకునే అవకాశం కల్పించాలన్నారు. పోలింగు కేంద్రాలలో ఎటువంటి అసౌకర్యాలు లేకుండా ముందుగానే జాగ్రత్తలు తీసుకోవాలని పీవోలను ఆదేశించారు. 1,381 మంది ఎన్నికల సిబ్బందికి అదే ప్రాంగణంలో వేరేచోట్ల అవగాహన కల్పించారు. 261 మంది పీవోలు, 269 మంది ఏపీవోలు, 851 మంది ఓపీవోలకు ఎన్నికల నిర్వహణపై అవగాహన కల్పించారు. డీఆర్‌డీఏ పీడీ మల్లిబాబు, తహసీల్దార్లు నాగమల్లేశ్వరరావు, శంకరరావు, గోపాలకృష్ణ శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో నగరపాలక సంస్థ కమిషనర్ ఎస్.అలీంబాషా, ఉప కమిషనర్ రమేష్‌కుమార్, ఇతర నగరపాలక సంస్థ అధికారులు పాల్గొన్నారు.

19 సమస్యాత్మక ప్రాంతాలు: ఎస్పీ

కాకినాడ క్రైం, న్యూస్‌టుడే: కాకినాడ నగర పాలక ఎన్నికల్లో శాంతి భద్రతల పరిరక్షణకు ముమ్మర ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్పీ విశాల్ గున్ని తెలిపారు. కాకినాడ సర్పవరం వద్దనున్న పోలీస్ అతిథి గృహంలో శనివారం నిర్వహించిన నేర సమీక్ష సమావేశంలో పాల్గొన్న ఆయన విలేకరులతో మాట్లాడారు. నగరపాలక సంస్థ ఎన్నికల నేపథ్యంలో ఇప్పటికే నగరవ్యాప్తంగా 19 సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించామన్నారు. ఆయా ప్రదేశాలలో పోలీస్ పహారా కట్టుదిట్టం చేశామన్నారు. రౌడీషీటర్లు, పాత నేరస్తులను ఇప్పటికే బైండోవర్ చేశామన్నారు. అనుమానితుల కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచామన్నారు. ఎన్నికల నేపథ్యంలో 12 ప్రాంతాల్లో పోలీస్ పికెట్ కొనసాగుతుందన్నారు. అనుమతులున్న తుపాకుల వాడకంపై నియంత్రణ నేపథ్యంలో వాటిని స్వాధీనం చేసుకున్నామన్నారు. అదనపు బలగాల మోహరింపునకు రాష్ట్రస్థాయి అధికారులతో చర్చిస్తున్నామన్నారు. ఎన్నికల నేపథ్యంలో 24 పోలింగ్ కేంద్రాల పరిధుల్లో ఉన్న 48 బూతుల్లో కట్టుదిట్టమైన చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఎన్నికల నిర్వహణపై ప్రత్యేక నిఘా కొనసాగుతుందన్నారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలను నిర్వహించేందుకు పోలీస్ శాఖ చర్యలు తీసుకుంటుందని తెలిపారు. అత్యధిక సమస్యాత్మక ప్రాంతాలు ఒకటి, రెండు పట్టణ పోలీస్ స్టేషన్ల పరిధుల్లో ఉన్న నేపథ్యంలో ఆయా కేంద్రాలపై ప్రత్యేక నిఘా కొనసాగుతుందన్నారు.



వివరాలను వెల్లడిస్తున్న ఎస్పీ విశాల్ గున్ని

24 కేంద్రాల పరిధిలో...

24 పోలింగ్ కేంద్రాలను సమస్యాత్మక కేంద్రాలుగా గుర్తించారు. ఆ కేంద్రాల పరిధిలో 19 ప్రాంతాలను సమస్యాత్మకంగా గుర్తించినట్లు ఎస్పీ తెలిపారు. రేచర్లపేట, గొడారిగుంట, రాజారామమోహన్ నగర్, డెయిరీ ఫారం కూడలి సమీపంలోని ఏఎంజీ పాఠశాల ప్రాంతం, ఏటిమొగ, జగన్నాథపురం, తూరంగిపేట, ముత్తానగర్, జె.రామారావుపేట, సత్యదేవి నగర్, కుంతీదేవి పేట, పరదేశమ్మ పేట, తిలక్ వీధి, దేవాలయం వీధిలో కొంత ప్రాంతం, రాగంపేట, తోటపేట, రామకృష్ణారావు పేట, ప్రేజరుపేట, కొండయ్యపాలెం ప్రాంతాలను సమస్యాత్మకంగా గుర్తించామన్నారు.



పోటీ నుంచి తప్పుకోని రెబల్స్‌పై వేటుకు వెనుకాడం

భాజపా నేతలతో ఉపముఖ్యమంత్రి చినరాజప్ప

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: నగరపాలక సంస్థ ఎన్నికల్లో భాజపా, తెదేపా మిత్రపక్ష అభ్యర్థులను గెలిపించుకుంటామని ఉపముఖ్యమంత్రి నిమ్మకాయల చినరాజప్ప చెప్పారు. జిల్లా తెదేపా కార్యాలయంలో భాజపా నేతలు ఎమ్మెల్సీ సోము వీర్రాజు, ఆ పార్టీ జిల్లా మాజీ అధ్యక్షుడు వేటుకూరి సూర్యనారాయణరాజు తదితరులు చినరాజప్పతో భేటీ అయ్యారు. ఇరుపార్టీల నుంచి పోటీలో ఉన్న రెబల్స్‌పై చర్చించుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ భాజపా పోటీచేస్తున్న వార్డుల్లో రెబల్స్‌గా ఉన్న తెదేపా అభ్యర్థులను పోటీ నుంచి తప్పుకునేలా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఇప్పటికే కొందరితో నామపత్రాలను ఉపసంహరించుకునేలా చేశామన్నారు. ఇంకా పలు వార్డుల్లో రెబల్స్ ఉన్నారని, వారు పోటీ నుంచి తప్పుకొనేలా చర్యలు తీసుకుంటామన్నారు. పార్టీ ఆదేశాలు పాటించని అభ్యర్థులను సస్పెండ్ చేస్తామని హెచ్చరించారు. కొన్నిచోట్ల భాజపా రెబల్స్ కూడా ఉన్నారని ఆయన తెలిపారు. వారిని కూడా పోటీల్లోంచి తప్పుకొనేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్సీ వీర్రాజును కోరారు. భాజపా, తెదేపా మిత్రపక్షాల అభ్యర్థులను గెలిపించుకునేందుకు సమన్వయంతో పనిచేద్దామని చినరాజప్ప అన్నారు.



సమావేశంలో పాల్గొన్న మంత్రి చినరాజప్ప, భాజపా నాయకులు

కాకినాడ మేయర్ పీఠాన్ని చేజిక్కించుకోవాలి

రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: కాకినాడ మేయర్ పీఠాన్ని వైకాపా చేజిక్కించుకోవాలని, దీని కోసం కార్యకర్తలు అవిశ్రాంతంగా వారం రోజులు పనిచేయాలని రాజ్యసభ సభ్యుడు, వైకాపా నేత విజయసాయిరెడ్డి దిశానిర్దేశం చేశారు. కాకినాడ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై పద్మనాభ ఫంక్షన్ హాల్లో శనివారం ఉభయ గోదావరి, కృష్ణా, ఉత్తరాంధ్ర జిల్లాల పార్టీ ముఖ్యనేతలు, ప్రజాప్రతినిధులతో విస్తృతస్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాకినాడ ఎన్నికల్లో విజయం... రానున్న సార్వత్రిక ఎన్నికలకు నాంది కావాలన్నారు. వారంపాటు విశ్రమించకుండా ప్రతీ నాయకుడు, కార్యకర్త పనిచేసి వైకాపాను గెలిపించాలన్నారు. అన్ని సర్వేల్లో కాకినాడలో వైకాపా 35 సీట్లు గెలుస్తుందని తేలిందని, తప్పనిసరిగా విజయం ఖాయమన్నారు. ప్రతీ డివిజన్‌కు ఇన్‌ఛార్జిలను నియమించామని, ఆదివారం నుంచి ప్రచారాన్ని ముమ్మరం చేయాలని సూచించారు. ప్రతీ అయిదు డివిజన్లకు ఒక జోనల్ ఇన్‌ఛార్జిని నియమించామన్నారు. తెదేపా వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలన్నారు. అనంతరం వైకాపా పార్టీ నేతల నుంచి ప్రచారం అనుసరించాల్సిన విధానాలను అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా జన్మభూమి కమిటీ చేతివాటాన్ని ప్రజలకు తెలియజేయాలని పలువురు సూచించారు. తెదేపా అసత్య ప్రచారం చేయడంలో దిట్టని, దీనిని సమర్థంగా తిప్పికొట్టాలన్నారు. ఈనెల 29న పోలింగ్‌పై పూర్తిస్థాయిలో దృష్టి సారించాలన్నారు. కాకినాడలోని పద్మనాభ ఫంక్షన్ హాలును ఎన్నికలు పూర్తయ్యే వరకూ కార్యాలయంగా ఏర్పాటు చేశారు. ఇక్కడ్నుంచే కార్యకలాపాలు సాగించనున్నారు. సమావేశంలో ఎమ్మెల్సీ పిల్లి సుభాష్‌చంద్రబోస్, ఎమ్మెల్యేలు దాడిశెట్టి రాజా, వంతల రాజేశ్వరి, చిర్ల జగ్గిరెడ్డి, గిడ్డి ఈశ్వరి, వైకాపా జిల్లా అధ్యక్షుడు కురసాల కన్నబాబు, పలువురు నేతలు పాల్గొన్నారు.

మూడేళ్లలో కాకినాడకు ఏం చేశారో చెప్పాలి: ధర్మాన

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: తెదేపా ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత ఈ మూడేళ్లలో కాకినాడ ప్రజలకు ఏం చేసిందో చెప్పాలని వైకాపా జిల్లా పరిశీలకులు, మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు ప్రశ్నించారు. శనివారం స్థానిక పద్మనాభ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి, ఎమ్మెల్సీ పిల్ల సుభాష్ చంద్రబోస్, పార్టీ జిల్లా అధ్యక్షుడు కురసాల కన్నబాబు తదితరులతో కలిసి మాట్లాడారు. కాకినాడ స్మార్ట్‌సిటీకి కేంద్ర ప్రభుత్వం నిధులు ఇచ్చిందని చెప్పారని, ఇప్పటి వరకూ కేవలం రూ. 10 కోట్లు మాత్రమే ఖర్చుచేశారన్నారు. కాకినాడకు సీఎం చంద్రబాబు ప్రకటించిన ప్రాజెక్టులు పూర్తిచేయటానికి మూడేళ్ల సమయం చాలలేదా అన్నారు. కాకినాడలో మూడేళ్లకాలంలో ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదని, ఏం మొహం పెట్టుకుని కాకినాడ పౌరులను ఓట్లు అడుగుతారని అన్నారు. నిజాయతీపరుడైన ఐవైఆర్ కృష్ణారావును బ్రహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్ పదవి నుంచి తప్పించారని విమర్శించారు. ఎస్సీలను అసెంబ్లీలో సీఎం అవమానించారని, మత్స్యకారులను ఎస్టీ జాబితాలో చేర్చుతామని చెప్పి మోసం చేశారని అన్నారు. బీసీలకు తీవ్ర అన్యాయం చేశారని అన్నారు. కాపులకు రిజర్వేషన్లు ఇస్తామని చెప్పి విస్మరించారని అన్నారు. ఇప్పుడు కాకినాడ నగరపాలక సంస్థ ఎన్నికల్లో ఈ వర్గాల వద్దకు ఓటు అడగటానికి ఎలా వెళతారని ప్రశ్నించారు. కాకినాడ ప్రజలకు మెరుగైన సదుపాయాలు కల్పనకు వైకాపాను గెలిపించాలని కోరారు. నంద్యాల ఎన్నికల్లో భాజపా జెండాలు కనిపించకుండా లబ్ధి పొందాలని చూస్తున్నారని, కాకినాడలో మాత్రం భాజపాకు 9 సీట్లు కేటాయించారని ఎద్దేవా చేశారు.




కాకినాడ పద్మనాభ ఫంక్షన్ హాలులో వివిధ జిల్లాల వైకాపా నాయకులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న విజయసాయిరెడ్డి

EENADU THE WAY CLASSIFIEDS



ప్రముఖ కంపెనీల DSA వద్ద అన్-సెక్యురిటి, బిజినెస్, పర్సనల్, హోమ్, మార్ట్‌గేజ్, అగ్రి, SME లోన్స్‌లో వర్క్ చేయుటకు, & మరిన్ని జాబ్స్ కొరకు అభ్యర్థులు కావలెను. ✆ 90102 62636.

శ్రీ సౌత్‌ఇండియా ఓల్డేజ్ హోమ్‌లో ముసలివారికి, పేషెంట్‌లకు సేవ చేయుటకు 1 సం॥ అనుభవం, 20-35 సం॥ వయస్సుగల స్త్రీ/పు కావలెను. ఉచిత వసతి + భోజనం, జీతం: 10 వేలు. హుకుంపేట, రాజమండ్రి. ✆ 77308 88377, 99851 25809.

ద్వారకాతిరుమల మం॥ కోడిగూడెం గ్రామం శ్రీ మహాలక్ష్మి అమ్మ వారి ఆలయంలో పనిచేయుటకు పూజారులు కావలెను. Cont: 94936 98923.

హైద్రాబాద్ వృద్ధాశ్రమంలో 24 గం॥ పనిచేయుటకు ఆయాలు, వార్డ్‌బాయ్స్, కావలెను. భోజన వసతితోపాటు 8-9 వేల జీతం ESI, PF సౌకర్యం కలదు. 8143071029/ 9603571029

KKD/ RJY, Toys Showroom నందు ఫుల్/పార్ట్ టైమ్ పనిచేయుటకు సేల్స్ బోయ్స్/ సేల్స్ గర్ల్స్ కావలెను. Contact Cell: 70135 46983, 91820 02048.

ప్రముఖ ఇన్సూరెన్స్ కం॥ నందు పనిచేయుటకు M/F కావలెను. అర్హత: 10th/ ఇంటర్, వ: 25 సం॥ పైన, రి॥ ఎం॥, గృహిణులు, చిట్‌ఫండ్ ఎం॥ అవకాశం. జీతం: 20 వేలు + ఇన్‌సెంటివ్స్. కాం: 95815 74143.

రాజమండ్రి, ప్రకాష్‌నగర్‌లోని శ్రీహసిత హాస్పిటల్‌నందు పనిచేయుటకు నర్సులు M/F, ల్యాబ్ టెక్నీషియన్స్, సూపర్‌వైజర్స్ మరియు మెడికల్ షాపులో సేల్స్ గర్ల్స్ కావలెను. ✆ 92473 96614.

అమలాపురం SUZUKI షోరూంనందు పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ (M), సూపర్‌వైజర్స్ (M), రిసెప్షనిస్ట్ (F) కావలెను. కాం: 08856 234256, జీతం ఆకర్షణీయం.

హెల్పర్లు కావలెను. అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత. జీతం: రూ. 9,000/-. Cont: ఉమామహేశ్వరరావు, శ్రీదేవి హోండా, ఆథరైజ్డ్ డీలర్: హోండా టూ వీలర్స్, అపోలో హాస్పిటల్ తరువాత, మెయిన్‌రోడ్, కాకినాడ.

కాకినాడ–భానుగుడి జంక్షన్ గురూజీ బార్ & రెస్టారెంట్‌లో పనిచేయుటకు అనుభవజ్ఞులైన కెప్టెన్స్, వెయిటర్స్ కావలెను. క్లీనింగ్ బాయ్స్ కావలెను. ✆ 98482 18282, 95533 12222.

కాకినాడ, భానుగుడి ఉన్నత్ రెస్టారెంట్‌లో పనిచేయుటకు వెయిటర్స్, కెప్టెన్స్ మరియు ఎక్స్‌పీరియన్స్ సూపర్‌వైజర్స్ కావలెను. Cont: 0884 2370899.

హైద్రాబాద్‌లో అంజన్న హోమ్‌కేర్‌లో పెద్దవారికి సేవలు చేయుటకు/ బేబీకేర్: చిన్నపిల్లలను చూసుకొనుటకు కేర్‌టేకర్స్/ ఆయామ్మలు/వార్డ్‌బాయ్స్ కావలెను. జీతం: 12,000/- నుండి 15,000/- వరకు. నర్సులకు ANM, GNM, B.Sc జీతం: 20,000/- నుండి 25,000/- వరకు Age: 25+35Y, 1 సం॥ Exp కల్గి ఉండాలి. ఏజెంట్స్ కూడా సంప్రదించగలరు. కూకట్‌పల్లి. ✆ 9963489661/ 9966568882

ప్రముఖ ప్రైవేట్ బ్యాంక్స్‌కి లోన్స్ మార్కెటింగ్ చేయుటకు ఎగ్జిక్యూటివ్స్, టెలీకాలర్స్, ఏజంట్స్ కావలెను. P/F టైం. Sal./ కమీషన్ బేస్. ✆ 94944 86489, 98663 10906.

స్టేట్‌బ్యాంక్ లైఫ్‌లో సేల్స్ మేనేజర్స్, సేల్స్ ఆఫీసర్స్, టెలికాలర్స్ నియామకం. 10th ఆపైన. నెలకు 20-50 వేలు సంపాదించుకునే అవకాశం. గృహిణులు, రిటైర్డ్ పోస్టల్, చిట్స్ వారికి ప్రాధాన్యత. RJY. ✆ 92466 53330 (మేనేజర్).

కాకినాడ యస్.కె.యస్. మెగా ప్రాజెక్ట్స్ (ఐ) ప్రైవేట్ లిమిటెడ్‌నందు పనిచేయుటకు లేడీ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, టెలీకాలర్స్ కావలెను. అనుభవంగలవారికి ప్రాధాన్యత. ఆకర్షణీయమైన జీతం + ఇన్సెంటివ్స్. ఫొటోతో వెంటనే సంప్రదించండి. రిలయన్స్ ఫ్రెష్ ఎదురు వీధి, లచ్చిరాజువారి వీధి, కాకినాడ-1. ఫోన్స్: 0884 2343539, 92480 51319.

ప్రముఖ లి॥ కంపెనీలో పనిచేయుటకు టెలీకాలర్స్, మార్కెటింగ్ మెంబర్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం + ఎలెవెన్స్ కలవు. సంప్ర: 70138 23747, 91544 09569, 77022 39469.

రాజమండ్రి, లాలాచెరువులో కార్ గ్యారేజీలో పనిచేయుటకు సీనియర్ మెకానికర్స్, హెల్పర్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. ✆ 91105 33177.

పాలకొల్లులో ప్రముఖ మల్టీక్యూషన్ రెస్టారెంట్ నందు పనిచేయుటకు ఇండియన్, చైనీస్, తందూరి మాస్టర్స్ వెంటనే కావలెను. ✆ 94932 21313.

10th నుండి డిగ్రీ అర్హత గల యువకులకు ఉద్యోగ అవకాశం. వయస్సు: 18 to 28 సం॥, సంపాదన 10 వేలు, ఫ్రీ హాస్టల్ కలదు. ✆ 90104 42100, 0884 - 6588865.

మండపేట, సుజుకీ షోరూంనందు పనిచేయుటకు సేల్స్ రిప్రజెంటేటివ్స్, మెకానిక్స్, వాటర్ సర్వీసింగ్ బాయ్స్ కావలెను. ★ ఆకర్షణీయమైన జీతం. సంప్ర॥ 95509 55599.

రాజానగరంలో సైట్ వాచ్‌మేన్‌గా ఫ్యామిలీతో సైట్‌లో ఉండడాన్కి కావలెను. ఉండడాన్కి వసతి ఇవ్వబడును. సంప్రదించండి. Cell: 83283 95459.

వంటమనిషి కావలెను. హైదరాబాద్‌లో పనిచేయుటకు 45 సం॥లోపు (m/f)కావలెను. అన్ని రకముల వంటలు చేయుటకు వచ్చి ఉండవలెను. వసతి సదుపాయం కలదు. ఆ॥ జీ॥. ✆ 98490 95454.

ప్రముఖ రెస్టారెంట్‌లో పనిచేయుటకు బిర్యాని మాస్టర్, టిఫిన్ మాస్టర్, క్లీనింగ్ బాయ్స్, డెలివరీ బాయ్స్ అనుభవం గలవారు అర్జెంట్‌గా కావలెను. ఆకర్షణీయమైన జీతం. 96181 68573.

ప్రముఖ లిమిటెడ్ కంపెనీల్లో స్పాట్ జాయినింగ్. సూపర్‌వైజర్లు, వర్కర్స్, ప్యాకింగ్ బాయ్స్, హెల్పర్స్ కావలెను. జీతం: 13,500 - 19,000, రూం + భోజనం ఫ్రీ. ✆ 70975 23055, 70973 22984.

ప్రముఖ కంపెనీలలో పనిచేయుటకు ప్యాకర్స్, హెల్పర్స్, సూపర్‌వైజర్స్ వెంటనే కావలెను జీతం:- 17000 + OT కలదు. రూం+భోజనం ఫ్రీ. Q: 5th - ఏదైనా డిగ్రీ, 9014721651/ 8142085478.

సేరా కేర్ హ్యాపి లైఫ్ సెంటర్‌లో పనిచేయుటకు స్త్రీలు కావలెను. అర్హత: డిగ్రీ (BZC), ఫార్మసి, నర్సింగ్, ANM, GNM. ✆ 76600 34456.

రాజమండ్రిలో ప్రముఖ ఆఫీస్‌నందు ఉద్యోగం చేయుటకు యువతులు (F) కావలెను. ఆకర్షణీయమైన జీతం. (10 am to 6.00 pm). సంప్ర॥ 81436 24444 & 94408 51377.

చిన్నపిల్లల ఆసుపత్రినందు NICUలో పనిచేయుటకు ANM/GNM చేసిన అనుభవం ఉన్న నర్సులు కావలెను. సిద్ధార్థ చిల్డ్రన్స్ క్లినిక్, కాకినాడ. ఫోన్: 2364858, 94406 94269.

Age: 64, (Vi) రాంపల్లి, నాగారం, జి॥ మేడ్చల్, హైద్రాబాద్ వృద్ధుడుకి వంట చేసి పెట్టడానికి, ఆలనాపాలనా చూసుకోవడానికి నమ్మకమైన స్త్రీ కావలెను. ✆ 95536 43587.

ప్రముఖ సెక్యూరిటీ సంస్థ, కాకినాడకు ఫీల్డ్ / మార్కెటింగ్ ఆఫీసర్ కావలెను. ఇంటర్ ఆపై, కంప్యూటర్ తెలిసి ఉండాలి, సెక్యూరిటీ అనుభవంగలవారు సంప్రదించండి. తేది 20-8-17 (10-1), Cell: 8297428453.

రాజమండ్రి, దేవిచౌక్ సిద్ధార్థ చిల్డ్రన్ హాస్పిటల్‌నందు పనిచేయుటకు నైట్ డ్యూటీ వాచ్‌మెన్ కావలెను. Age: 40 to 55. సం॥ ✆ 0883-2444800, 98497 72622.

కాకినాడ, సర్పవరం జంక్షన్, సూర్య హాస్పిటల్ ప్రక్కన ఆరోగ్య మెడికల్స్‌కు సీనియర్ సేల్స్‌మేన్స్, సేల్స్ ఉమెన్స్ కావలెను. సీనియారిటికి తగ్గ జీతం. డా॥ చిన్నిబిల్లి సత్యనారాయణ, ఫోన్: 0884-2346677.

అర్జంటుగా కావలెను. Rjy, KKD (ఈస్ట్ & వెస్ట్) ఏలూరు, విజయవాడ ప్రైవేట్ కోఆపరేటివ్ సొసైటీ బ్యాంకులలో పనిచేయుటకు 10th to MBA బి.టెక్ జీ: 15,000 to 35,000 ✆ 70322 26195, 88854 94368.

కాకినాడ సంజీవి ఆర్థో హాస్పిటల్‌నందు థియేటర్ అసిస్టెంట్, M/F మరియు స్టాఫ్ నర్స్ ANM/GNM కావలెను. కాం॥ 91002 66615.

రాజమండ్రి, దానవాయిపేటలోని ప్రముఖ లేడీస్ హాస్టల్‌నందు పనిచేయుటకు ఏ బాదరబందీలేని ఆడ వంటవారు, ఆయాలు, హెల్పర్స్ కావలెను. సెల్: 82971 46991.

రాజమండ్రి, మెయిన్‌రోడ్‌లో గల City కంప్యూటర్స్ షోరూమ్‌నందు పనిచేయుటకు హార్డ్‌వేర్ ఇంజినీర్స్, ప్రమోటర్స్ కావలెను. సెల్: 99491 64777.

ప్రముఖ సంస్థ నందు పనిచేయుటకు X to PG అర్హత గల అభ్యర్థులు కావలెను. ఆకర్షణీయమైన జీతం, ఉచిత భోజన వసతి కలదు. Cell. 85109 73559, 85109 73845

కాకినాడ, భానుగుడి సేఫ్ హాస్పిటల్ ప్రక్కన ఐడియా షోరూంలో పనిచేయుటకు ఇంటర్/డిగ్రీ చదివిన Sales Executives (M) & Tele Callers (F) కావలెను. ఫ్రెషర్స్ కూడా సంప్రదించవచ్చును. సెల్: 98481 04244, 0884-2333888.

రాజమండ్రి, కాకినాడ పరిసర ప్రాంతాలలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. 8 గం॥లు - 7,000/-, 12 గం॥లు - 10,000. ✆ 94932 67676, 83309 64800.

టెలీకాలర్స్, టెలీకాలర్స్ ఇన్‌ఛార్జ్‌లు కావలెను. గోదావరి ఫైనాన్స్, V.L.పురం, రాజమండ్రి. Contact Cell: 77997 78816.

రాజమండ్రి, కాకినాడలలో కలెక్షన్ చేయుటకు స్టాఫ్ కావలెను. గోదావరి ఫైనాన్స్, Contact Cell: 93924 04323.

హైదరాబాద్‌లో ఉంటున్న చిన్న ఫ్యామిలీకి ఇంటిపని/ వంటపని చేయుటకు ఏ బాదరాబందిలేని 30-40 సం॥ మధ్యలో ఉన్న ఆడ మనిషి కావలెను. ✆ 7032404976

అర్జెంటుగా తోటలో & ఫ్యాక్టరీ లో పనిచేయుటకు సెక్యూరిటీగార్డ్స్ కావలెను. ఇంటి పనిచేయుటకు లేడీస్ కావలెను. జీతం+ ఫ్రీ వసతి, మర్కపురం, వినుకొండ, గుంటూరు, హైదరాబాద్. ఏరియా కొరకు 9440050036/ 9676826433/ 9502075509

రాజమండ్రిలో ISI వాటర్‌ప్లాంట్‌లో పనిచేయుటకు కెమిస్ట్ మరియు మైక్రో బయాలజిస్టులు కావలెను. Contact Cell: 88866 76666.

రాష్ట్రవ్యాప్తంగా GST ఫ్రాంఛైజీ/ ఉద్యోగ తరహాలో పనిచేయుటకు పురుష అభ్యర్థులు కావలెను. B.Com తో కంప్యూటర్ పరిజ్ఞానం తప్పనిసరి. ఫ్రాంఛైజీ & సాఫ్ట్‌వేర్ ఫ్రీ. ✆ 9866222633

సేల్స్‌మెన్స్ కావలెను. నర్సీపట్నంలో "ప్లంబింగ్ మెటీరియల్ & శానిటరీ వేర్" లో పనిచేయుటకు 3 సం॥లు అనుభవం+ ఆకర్షణీయమైన జీతం. ✆ 95530 33387, 73373 74877.

పాలవెల్లి రీసోర్స్ నందు హౌస్ కీపింగ్, కిచెన్, F&B లు కావలెను. Q: 7th to ఇంటర్. జీతం: అనుభవంను బట్టి. దరఖాస్తులు stay@palavellire-sores.com ✆ 76740 15038.

రాజమహేంద్రవరంలోని ప్రముఖ దంత వైద్యశాలలో Chair Assistantsగా పనిచేయుటకు 25 సం॥లోపు యువతులు కావలెను. అనుభవం ఉన్నవారికి, లోకల్‌వారికి ప్రాధాన్యత. కొత్తవారికి పని నేర్పబడును. సెల్: 91770 77237.

రాజమండ్రి, మెయిన్‌రోడ్, రడీమేడ్ షోరూంలో పనిచేయుటకు సేల్స్‌మెన్‌లు, హెల్పర్స్ లేడీస్, జెంట్స్ కావలెను. రూ. 5,000 to 10,000 + కమీషన్ + బోనస్. ✆ 87123 14042, 70136 40745.

హోల్‌సేల్ హార్డ్‌వేర్ షాపులో పనిచేయుటకు అనుభవం గల, GST తెలిసిన అకౌంటెంట్ మరియు హెల్పర్స్ కావలెను. మోరంపూడి, రాజమండ్రి. సెల్: 90009 96999.

కాకినాడలో CRETA కార్ నడుపుటకు అనుభవముగల డ్రైవర్(యువకుడు) కావలెను. కాకినాడ లోకల్‌వారికి ప్రాధాన్యత. ✆ 90321 87888.

కాకినాడలో కన్‌స్ట్రక్షన్స్ ఆఫీస్‌నందు పనిచేయుటకు Diploma in Civil Engineering మరియు కంప్యూటర్ పరిజ్ఞానం కలిగిన యువకుడు కావలెను. ✆ 90321 87888.

RJY, ఇంటర్‌నెట్ కేఫ్‌లో పనిచేయుటకు కంప్యూటర్ టైపింగ్, ఆన్‌లైన్ అప్లికేషన్స్ అనుభవం ఉన్న 30 సం॥లు స్త్రీ/పు. అభ్యర్థులు కావలెను. లోకల్‌వారికి ప్రాధాన్యత. సంప్ర: ✆ 94928 34602.

రామకృష్ణ ఓల్డేజ్‌హోం హైదరాబాద్‌కు సూపర్‌వైజర్లు, అకౌంటెంట్లు, మేనేజర్లు OC, BCలు కావలెను. భోజనం+ వసతి+ మంచి జీతం కలదు. వయస్సు: 30 సం. - 50 సం., చదువు: 10th - డిగ్రీ, నాగోలు. ✆ 95051 24000, 95051 25000.

కాకినాడ, రాఘవ 24 గం॥ల ఎమర్జన్సీ హాస్పిటల్ (నూకాలమ్మ గుడి వీధి, రామారావుపేట)లో పనిచేయుటకు కంప్యూటర్ ఆపరేటర్ (అర్హత: డిగ్రీ), GNM చేసిన అనుభవం ఉన్న నర్సులు, ఆఫీస్ బాయ్, ఆయాలు కావలెను. ఇంటర్వ్యూ: ది. 21-8-2017 సోమవారం ఉ॥ 11 గం॥ల నుండి మ॥ 2 గం॥ల వరకు. సెల్: 99513 53535.

రాజమండ్రిలో ప్రముఖ కార్పొరేట్ సంస్థనందు పనిచేయుటకు టెలికాలర్స్ (F) కావలెను. లోకల్ వారికి ప్రాధాన్యత. సంప్ర॥ Cell: 70134 74299.

రామకృష్ణ ఓల్డేజ్‌హోం విజయవాడలో వృద్ధులు, మంచాన ఉన్నవారికి సేవచేయుటకు సేవాభావంగల ఆడ/ మగవారు కావలెను. మంచి జీతం+ భోజనం+ వసతి. ✆ 95420 47788, 96032 03355.

రాజమండ్రి, T.నగర్‌లోని శ్రీ దేవి సంతోషి మిల్క్ డెయిరీ నందు పనిచేయుటకు యువతి, యువకులు విద్యార్హత లేదు కావలెను. Cont. Cell: 92466 55005, 92465 50443.

సేల్స్‌మెన్ – కాకినాడలో బిస్కెట్స్, పొటేటో చిప్స్ సేల్స్ చేయుటకు సేల్స్‌మెన్ కావలెను. అనుభవం కలిగినవారికి ప్రాధాన్యత. సెల్: 92466 99008.

రాజమండ్రి, R.T.O. ఆఫీసు ఎదురుగా ప్రముఖ గార్మెంట్ ఇండస్ట్రీకి మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ కావలెను. ✆ 87123 22092, 91105 67636.

రాజమండ్రిలో 4d ఇంటీరియర్స్ నందు పనిచేయుటకు ఆఫీస్ స్టాఫ్ కావలెను. ఎకౌంట్స్ & మార్కెటింగ్ పర్సన్స్‌కు ప్రాధాన్యత. సెల్: 88866 62134.

హైదరాబాద్‌లో ఇంటిపని, వంటపని చేయుటకు 25 సం॥ లోపు ఉన్న ఆడ పనిమనిషి కావలెను. Contact Cell. 9347744723.

సరైన ఉద్యోగం కోసం సమయం & డబ్బు వృథా చేస్తూ అలసిపోయారా? కేవలం 3 నెలల్లో ప్రముఖ కంపెనీలలో ఖచ్చితంగా ఉద్యోగం పొందేందుకు Grow శిక్షణలో జాయిన్ అవ్వండి. లేదా www.grow.org.inలో మీ పేరు నమోదు చేసుకోండి. RJY-91777 54681, KKD-84999 03308.

లాండ్రీ మెషినరీ వాషింగ్ కంపెనీలో పనిచేయుటకు స్త్రీ, పురుషులు కావలెను. ఆకర్షణీయమైన జీతం. వసతి + భోజనం సౌకర్యం కలదు. Cont: 79046 43267.

కాకినాడ, ప్రముఖ వస్త్ర దుకాణంలో పనిచేయుటకు సేల్స్‌మెన్స్, సేల్స్ గర్ల్స్, హెల్పర్స్, క్యాషియర్, మేనేజర్ కావలెను. అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత. Cont: 98490 90177.

మండపేట – వీరభద్రపురం లక్ష్మీగణపతి పెట్రోలు బంకునందు పనిచేయుటకు పంపు సేల్స్‌బాయ్స్, పంపు సేల్స్ గర్ల్స్ కావలెను. ★ ఆకర్షణీయమైన జీతం. సంప్ర॥ ✆ 98669 58635.

తణుకులో ప్రముఖ హాస్పటల్‌లో పనిచేయుటకు B.S.C. నర్సింగ్ మేల్ స్టాఫ్, A.N.M., G.N.M. ఫీ మేల్ స్టాఫ్ అర్జంట్‌గా కావలెను. ఫ్రీ రూం, సాలరీ 8 to 10,000. సంప్ర॥ 99519 24001, 94944 83475.

కాకినాడ, భానుగుడి సెంటర్‌లోగల ప్రముఖ డెంటల్ హాస్పిటల్‌నందు పనిచేయుటకు రిసెప్షనిస్ట్ మరియు హెల్పర్ కావలెను. ✆ 96762 66667.

COLGATE డిస్ట్రిబ్యూటర్ వద్ద పనిచేయుటకు సేల్స్‌మెన్స్ కావలెను. కాకినాడ వారికి మాత్రమే. ఫోన్: 99126 98225, 90592 00085.

సాయి ఫైనాన్స్‌లో పనిచేయుటకు కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ఇంటర్వ్యూ: 21-8-17 సోమవారం ఉ॥ 10 గం॥ నుండి రామకృష్ణ థియేటర్ పక్కన, రాజమండ్రి. ✆ 97018 81800, 90009 76345.

My Idea షోరూం, టి.నగర్, రాజమండ్రి నందు పనిచేయుటకు ఆఫీస్ ఎగ్జిక్యూటివ్స్ (F), మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ (M), టెలికాలర్స్ (F) కావలెను. Cont: 99483 35007, 98481 06231.

ఎక్కౌంట్స్ మేనేజర్‌గా పనిచేయుటకు కావలెను. రిటైర్డ్ ఎంప్లాయీస్‌కి ప్రాధాన్యత. శ్రీ సూర్య ఫ్యూలింగ్ స్టేషన్, దివాన్‌చెరువు, Cell: 99492 69525, 93476 49555.

ఏ బాదరబందీ లేని ఆడ మనిషి (పనిమనిషి) కావలెను. వసతి కల్పించబడును. కాచిగూడ, హైద్రాబాద్ సంప్ర: 9885677715.

GNM/B.Sc నర్సింగ్ అర్హత 2 సం॥ అనుభవం కల్గిన I.C.U/O.T నర్సులు మరియు అనుభవం గల P.R.O. లు కావలెను. హాస్టల్ వసతి కలదు. జానకి హాస్పటల్, నరసాపురం. Ph: 96662 66641, 70324 65627.

మంచి ఉద్యోగ అవకాశం. మా సంస్థలో విద్యా, వైద్యరంగ ఉత్పత్తులు మార్కెటింగ్ చేయుటకు స్త్రీ/పు అభ్యర్థులు కొత్త/ అనుభవం కావలెను. జీతం: 20 K (All). ✆ 88867 58999.

కాకినాడలో పనిచేయుటకు డిగ్రీ అర్హత కంప్యూటర్ నాలెడ్జ్ కలిగిన ఆఫీస్ అసిస్టెంట్/ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ కావలెను. ✆ 98495 06465, 72072 55599.

భీమవరం హోటల్‌లో గారి, వడ, పునుకు, బజ్జి, సమోస, చపాతి, దోశ, పరోట మాస్టర్స్. జీ: 24 వేలు. ఇడ్లీ, స్నాక్స్, కటింగ్, రుబ్బింగ్ జీ: 18 వేలు. పార్సిల్/సప్లయ్ జీ: 12 వేలు. వసతి, భోజనం. ✆ 88866 26276.

కాకినాడ, శ్రీ అక్షర హాస్పిటల్ నందు పనిచేయుటకు ఫార్మాసిస్ట్, O.T. అసిస్టెంట్, స్టాఫ్ నర్సులు (6 గం॥ షిఫ్ట్), ఆయాలు కావలెను. ఇంటర్వ్యూ: ఆదివారం సాయంత్రం 4 గం॥ నుండి. అడ్రస్: కుళాయి చెరువు మెయిన్‌గేట్ ఎదురుగా, T.D.P. ఆఫీస్ వెనుక. Cont: 99811 03082, 0884-2380777.

హైదరాబాద్‌లో నూతనంగా ప్రారంభం కానున్న రెస్టారెంట్‌కు 10th/ ఇంటర్/ డిగ్రీ చదివిన యువకులు సూపర్‌వైజర్స్‌గా/ స్టాల్‌బాయ్స్‌గా/ స్టీవార్డ్స్‌గా పని చేయుటకు కావలెను. & దోశ మాస్టర్లు/ కూరగాయల కటింగ్ మాస్టర్లు/ మాస్టర్ అసిస్టెంట్లు/ వంట మాస్టర్లు (ఆడ/మగ - నాన్‌వెజ్/ ఆంధ్రా బిరియానీ/పలావులు చేయుటకు కావలెను. వసతి + భోజనం ✆ 9032253733

ప్రముఖ ప్రైవేట్ బ్యాంక్ (DSA)కి పర్సనల్ లోన్స్, బిజినెస్ లోన్స్ చేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, టెలికాలర్స్, ఏజెంట్స్ కావలెను. P/F, Sal/ కమీషన్ బేస్. ✆ 99493 73676.

రాజమండ్రి, గాయిత్రి చిట్‌ఫండ్స్‌నకు మేనేజర్, ఏజెంట్లు, గుమస్తాలు, కంప్యూటర్ ఆపరేటర్స్, డ్రైవర్ కావలెను. Contact Cell: 98481 88059.

పాల ఉత్పత్తులు సేల్స్ చేయుటకు సేల్స్‌బాయ్ కావలెను. ఒక మనిషి(విడోవరు)కి వంట చేయుటకు బాదరబందీలేని ఆడమనిషి కావలెను. సంతచెరువు వద్ద, కాకినాడ, ✆ 96409 88034.

సూపర్‌వైజర్స్ కావలెను. జీతం: 8000 - 10,000, కాకినాడ, పెద్దాపురంలో మా నూతన వ్యాపారంలో కష్టపడి పనిచేయగలిగి హుందాతనం, ఏ చెడు అలవాట్లు లేని చెప్పిన పనిని ప్రతిభతో చేయగలిగి, సొంత మనిషి లాంటి నిజాయితీపరుడు కావలెను. ప్రతిభను కనపరిచే వారికి జీతంతో పనిలేదు. పొరుగూరు వారైతే వసతి, భోజనం గురించి కూడా ఆలోచన కలదు. ఫొటోతో వివరాలు పంపండి. Mail: wonderagriworldactivities@gmail.com

ప్రముఖ కంపెనీలో పనిచేయుటకు సేల్స్, కలెక్షన్, జూనియర్ టెక్నీషియన్స్ కావలెను. రాజమండ్రి, Contact Cell: 73373 85503.

★★బిజినెస్ లాంటి జాబ్. డైలీ, మంత్లీ 9% కమీషన్, టార్గెట్ పూర్తి చేస్తే లేబర్ యాక్ట్ సౌకర్యాలు. వ: 18 నుండి 72 (స్త్రీలు/ పురుషులు). రియల్‌ఎస్టేట్, మ్యారేజ్‌బ్యూరో ప్రసాద్. ✆ 73823 72672.

అమలాపురంలో ప్రముఖ హీరో షోరూమ్‌నందు పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్-2, F-1, టీమ్‌లీడర్-1, ఫీల్డ్ ఆఫీసర్-1, సీనియర్ టెక్నీషియన్స్-2, టెక్నీషియన్స్-4, హెల్పర్స్-4, సెక్యూరిటీ గార్డ్స్-2, టూ వీలర్ రంగంలో అనుభవం గలవారికి ప్రాధాన్యత. Cont: 96402 23889.

అమరావతి టౌన్‌షిప్, పెద్దాపురం నందు పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ & టీమ్ లీడర్లు కావలెను. ✆ 90003 25359.

కడియం BPCL పెట్రోలు బంకులో పనిచేయుటకు పంపు బాయ్స్/ గరల్స్ మరియు మేనేజర్ కావలెను. పరిసర ప్రాంతాలవార్కి ప్రాధాన్యత. Cont: 99856 78941.

నెక్ కోడిగ్రుడ్ల ధర

తూర్పుగోదావరి జోన్
రైతు ధర రూ. **3-59** పైII
గోదావరి జోన్
రైతు ధర రూ. **3-59** పైII

ప్రముఖ రియల్‌ఎస్టేట్ కంపెనీలో రాజమండ్రినందు పనిచేయుటకు Jr. Sales Executives కావలెను. No Sales Targets, 2 Wheeler కంపల్సరీగా ఉండవలెను. అర్హత: Inter & Degree. Cell: 88866 62218, 98482 16123.

MARKETING / SALES

At Hyderabad 2000 acres Mega Gated Community DTCP Approved Project On Monthly Rs.10000/- Emi Facility Located At RRR & Pharma City Requires Marketing Professionals. Corporate Office At Banjara Hills. Ph: 9553345000

Required Marketing Staff - 2 No's, Qualification: Graduation And Freshers Also Apply Call: 9494575284.

Wanted Electronics Experience Marketing Executive With Minimum 5 Yrs Exp. For East and West Godawary ✆ 9618085675.

Wanted Marketing Executives in Kakinada and Rajahmundry for Bliss Ice Creams. Attractive Packages and work schedule. Contact: Bliss Ice Creams, Cell: 83328 47110.

MARKETING EXECUTIVE WANTED to work in Reputed Industrial Spares Shop. No Experience Needed. Should be willing to Travel East + West Godavari Dists. Contact with photo. Sree Rama Mill Stores, Opp. Hotel Challa Residency, Jos Alukkas Jewellery Opp. Road, T.Nagar, Rjy.

FACULTY / TEACHERS

FACULTY REQUIRED for English & Quantitative Aptitude for Compitetive Exams. Freshers/ Exp. C.S.Institute, # 85-9-1, V.L.Puram, Behind Madhuram's, Rjy. ✆ 93939 86363, Interview (21-27 Aug).

WANTED TEACHERS to teach Hindi for 3rd to 10th Classes. Sumanjali E.M. School, Gandhinagar, Kkd. ✆ 73869 10405, 90309 99898.

DRIVERS

డ్రైవర్స్ కావలెను. 12 టైర్స్ యాసిడ్ ట్యాంకర్స్‌కు హెవీ లైసెన్స్‌తో పాటు హజార్డ్ యస్(ఎక్స్‌పోజల్) డ్రైవర్స్ ఈ క్రింది నెంబర్‌కు సంప్ర॥ సగ్గొండ, ✆ 80965 66540, 77290 75650.

డ్రైవర్ కావలెను:– ఇన్నోవా, ఫార్చూనర్, BMW ఆటో గేర్ డాక్టర్ గారి వెహికల్స్ నడుపుటకు అనుభవం కల్గిన డ్రైవర్ కావలెను. అనుభవంనుబట్టి సాలరీ ఇవ్వబడును. ఉచిత వసతి + మెడికల్ ఇన్సూరెన్స్ + ప్రతీ సంవత్సరం సాలరీ 2000/- పెంచబడును. భార్యాభర్తలకు ప్రాధాన్యత. భార్యకు పని కల్పించబడును. సంప్ర॥ ✆ 99514 14512. కరీంనగర్.

ACCOUNTING

టాక్స్ పనులను (Business Accounts, GST, TDS, ESI, PF) రాజమండ్రిలో జరుగు 4 ఆదివారాల క్లాసులలో నేర్చుకోండి. ✆ 9292959527.

MEDICAL

Medical Job Fair Wanted BHMS Doctors for Croporate Homeopathy Clinic Best Salary with Accomodation ✆ 9052542325

TOURS & TRAVELS



కావేరీ పుష్కరాలు మొదటిరోజు శ్రీరంగపట్నంలో స్నానమాచరించే 20 క్షేత్రాల గోవా & కర్ణాటకకు AC యాత్ర SEP 4న & రామేశ్వరం 30 క్షేత్రాలు AC యాత్ర SEP 15న దసరాకి SEP 26న పూరి 5రో॥ యాత్ర లక్ష్మీ టూర్స్. 98662 46466.

7 రోజుల కర్ణాటక కావేరి పుష్కరయాత్ర 17-09-17 రైలులో ప్రారంభం. బెంగుళూరు, మైసూర్, శ్రీరంగపట్నం, తలకావేరి, సుబ్రమణ్య, ధర్మస్థల, ఉడిపి, శృంగేరి, మురుదేశ్వర్, మూకాంబిక, గోకర్ణ అన్ని సదుపాయాలతో రూ. 7,695/- శ్రీ యతిరాజా ట్రావెల్స్. ✆ 9848137889.

2/9 & 24/10 రామేశ్వరం, 17/8 & 28/11 పంచద్వారక, 5/9 & 22/9 చార్‌ధామ్, 17/10 & 31/10 కాశీ, 11/9 నుండి 22/9 వరకు డైలీ పుష్కర యాత్రలు. 22/9 శ్రీలంక. సాయిచరణ్ ✆ 93983 36779.

ముంబై & గుజరాత్. 14/9 ట్రైన్ రూ. 5500 గేట్ వే ఇండియా, సిద్ధి వినాయక, ద్వారక, సోమ్‌నాద్, నాగేశ్వర్, ఫోర్‌బందర్, భావ్‌నగర్ - సముద్రంలో శివలింగాలు. రవి టూర్స్ ✆ 8096513988.

ధరవరలు

అంబాజీపేట కొబ్బరిమార్కెట్

కొబ్బరి (క్వింటాళ్ళలో)	ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి	8,600
కురిడీ (వెయ్యింటికి):	
పాతకాయ:	
గండేరా	10,000
గటగట	6,000
కొత్తకాయ:	
గండేరా	9,500
గటగట	6,000
నీటికాయ(వెయ్యింటికి):	
పాత(ముక్కుడు)కాయ	7,000 -7,500
కొత్త(పచ్చి)కాయ	8,000-8,200
కొబ్బరినూనె మార్కెట్:	
15 కిలోలకు	2100
1 కిలోకు	160

రావులపాలెం అరటి మార్కెట్

గెల ఒక్కింటికి

రకం	గరిష్ఠ రూ.	కనిష్ఠ రూ.
కర్పూర	400	200
చక్రకేళి (తెలుపు)	400	150
చక్రకేళి (ఎరుపు)	600	300
అమృతపాణి	400	250
భుషావళి	250	100
దేశవాళి (కూరఅరటి)	350	100

చికెన్ ధర కిలోకు రూ॥లో (వెన్‌కాబ్)

ఫారంరేటు	88-00
రిటైల్ లైవ్	103-00
డ్రెస్డ్	144-00
స్కిన్‌లెస్	170-00

రొయ్యల ధరలు - అమలాపురం



వనామీ ప్రాన్ (కిలో ఒక్కింటికి రూ.లలో)

20 కౌంట్ -	620	42 కౌంట్ -	380	63-70 కౌంట్ -	300
25 కౌంట్ -	520	43-45 కౌంట్ -	350	73-80 కౌంట్ -	280
30 కౌంట్ -	440	46-47 కౌంట్ -	340	83-90 కౌంట్ -	260
32 కౌంట్ -	420	50 కౌంట్ -	340	93-100 కౌంట్ -	240
40 కౌంట్ -	400	51-60 కౌంట్ -	320		

1 నుంచి దళిత బహుజన చైతన్య రథయాత్ర

దేవీచౌక్(రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: రాజ్యాధికారమే లక్ష్యంగా సెప్టెంబరు 1 నుంచి దళిత బహుజన చైతన్య రథయాత్ర ప్రారంభించనున్నట్లు దళిత బహుజన పార్టీ జాతీయ కమిటీ అధ్యక్షుడు వడ్డమూరి కృష్ణస్వరూప్ వెల్లడించారు. పాయకరావుపేటలో ఈ రథయాత్ర ప్రారంభమవుతుందన్నారు. శనివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కేవలం 2 శాతం ఉన్న కులాలు 95 శాతం ప్రజలను పాలిస్తూ దోపిడీ చేస్తున్నాయని విమర్శించారు. దేశ వ్యాప్తంగా దళితులపై దాడులు జరుగుతున్నా అధికార, ప్రతిపక్ష పార్టీలు నోరుమెదపడం లేదన్నారు. దళితులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మంత్రి ఆదినారాయణరెడ్డిని పదవి నుంచి తొలగించడంతో పాటు ముఖ్యమంత్రి బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రాజ్యాధికారాన్ని సాధించేందుకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలను కలుపుకుని పార్టీని 13 జిల్లాల్లో విస్తరించడంతోపాటు రాబోయే ఎన్నికల్లో అన్ని నియోజకవర్గాల్లో పోటీ చేస్తామని స్పష్టం చేశారు. త్వరలో రాజమహేంద్రవరంలో బహిరంగ సభ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దాసరి రామచంద్రరావు, అవిడి సునీత తదితరులు పాల్గొన్నారు.



పి.గన్నవరం వద్ద కారు ప్రమాద దృశ్యం

ఘోర ప్రమాదం.. తప్పిన ప్రాణాపాయం

పి.గన్నవరం, న్యూస్‌టుడే: మండలంలోని రాజవరం-పొదలాడ ర.భ. శాఖ రహదారిలో శుక్రవారం అర్ధరాత్రి సమయంలో ఒక కారు ప్రమాదానికి గురైంది. అయితే అందులో ఉన్నవారు సురక్షితంగా బయటపడ్డారు. ఎస్‌హెచ్‌వో నూకరాజు కథనం ప్రకారం ప్రమాద సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. మామిడికుదురు మండలం పెదపట్నానికి చెందిన మంచెం వీరవెంకటసత్యనారాయణ ఇద్దరు స్నేహితులతో కలిసి కారులో శుక్రవారం రాజమహేంద్రవరం వెళ్లారు. ఒక స్నేహితుడిని అక్కడ దించి తిరిగి స్వగ్రామం వస్తుండగా పి.గన్నవరం వద్ద కారు ప్రమాదానికి గురైంది. ఎదురుగా వచ్చిన లారీ లైట్ల ఫోకస్‌తో కారు అదుపుతప్పి చెంతనే ఉన్న రెండు విద్యుత్తు స్తంభాలను ఢీకొట్టింది. దీంతో అవి ముక్కలయ్యాయి. కారు ముందుభాగం నుజ్జయ్యింది. కారు ప్రధాన పంటకాల్వలోకి ఒరిగి నిలిచిపోయింది. కారు నడుపుతున్న వీరవెంకటసత్యనారాయణ, ఆయన మిత్రుడు సురక్షితంగా బయటపడ్డారు. సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని నూకరాజు వెల్లడించారు.

విద్యుత్తు శాఖకు రూ.50 వేలు నష్టం.

కారు విద్యుత్తు స్తంభాలను ఢీకొనడంతో తమ శాఖకు రూ.50 వేల ఆస్తి నష్టం జరిగిందని ట్రాన్స్‌కో ఏఈ బి.శ్రీనుబాబు తెలిపారు. ఈ ప్రమాదంతో 20 విద్యుత్తు మీటర్లు కాలిపోయినట్లు ఆయన వివరించారు. సుమారు గంట సేపు విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఏర్పడిందన్నారు.

వేధింపులకు పాల్పడిన ఉపాధ్యాయుడి సస్పెన్షన్

కాకినాడ నగరం: రాయవరం జిల్లా పరిషత్‌లో పీఈటీగా పనిచేస్తున్న ఎం.జె. కరీముద్దీన్‌ను సస్పెండ్ చేసినట్లు డీఈవో ఎస్.అబ్రహాం తెలిపారు. పాఠశాల విద్యార్థినిని వేధిస్తున్నట్లు వచ్చిన ఆరోపణలపై ఈనెల 12న పోలీసుల అరెస్టు చేయటంతో నిర్బంధంలో ఉన్నందున ఆయన్ను విధుల నుంచి సస్పెండ్ చేసినట్లు ఆయన తెలిపారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసినట్లు డీఈవో తెలిపారు.

వైద్యుల ఘర్షణ

విధుల నుంచి ఇద్దరి తొలగింపు

వరరామచంద్రాపురం, న్యూస్‌టుడే: వైద్యుల మధ్య విధి నిర్వహణలో చోటు చేసుకున్న అభిప్రాయ బేధాలు వారి మధ్య ఘర్షణకు దారితీశాయి. డిప్యూటీ డీఎంహెచ్‌వో పుల్లయ్య శనివారం రేఖపల్లి వైద్యశాలలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆ వివరాలు వెల్లడించారు. రేఖపల్లి వైద్యశాలలో విధులు నిర్వహిస్తున్న వైద్యులు సుబ్రహ్మణ్యం, సుందరం శుక్రవారం చింతూరులో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విధి నిర్వహణపై ఒకరిపై ఒకరు పీవోకు, డిప్యూటీ డీఎంహెచ్‌వోకు ఫిర్యాదు చేసుకున్నారు. అధికారులు కలుగజేసుకుని ఐక్యంగా పనిచేయాలని వారికి సర్ది చెప్పారు. అదే రోజు రాత్రి 10 గంటల తరువాత సుబ్రహ్మణ్యంతో పాటు కూనవరం వైద్యశాలలో పనిచేస్తున్న డాక్టర్ భాస్కర్, మరో వ్యక్తితో కలిసి వెళ్లి రేఖపల్లి వైద్యశాలలో విధుల్లో ఉన్న సుందరంపై దాడి చేశారని చెప్పారు. చింతూరు ఐటీడీఏ పీవో ఆదేశాల మేరకు వచ్చి పూర్తి వైద్య సిబ్బంది, దాడి జరిగిన సమయంలో ఉన్నవారి నుంచి వివరాలు సేకరించగా సుబ్రహ్మణ్యం, భాస్కర్ దురుసుగా ప్రవర్తించినట్లు నిర్ధారణకు వచ్చామని చెప్పారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు భాస్కర్, సుబ్రహ్మణ్యంను విధుల నుంచి తొలగించినట్లు తెలిపారు. తనపై దాడి చేయడంపై పోలీసులకు ఫిర్యాదు చేస్తున్నట్లు సుందరం విలేకరులకు తెలిపారు.

కోడలిపై కత్తితో దాడి... ఆపై పీక కోసుకున్న మామ

అనుమానంతో దారుణం

నడకుదురు(కరప), న్యూస్‌టుడే: అనుమానంతో కోడలిని విచక్షణ రహితంగా కత్తితో నరికి తీవ్రంగా దాడి చేసిన మామ ఆపై తానూ ఆత్మహత్యాయత్నం చేసి చావు బతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్న విషాద సంఘటన కరప మండలం నడకుదురు గ్రామంలో చోటుచేసుకుంది. కరప ఎస్సై మెల్లం జానకిరాం తెలిపిన వివరాలు.. అమలాపురానికి చెందిన ముసుకోడు రాంబాబు అనే వ్యక్తి భార్య, ఇద్దరు పిల్లలతో పాటు తండ్రి వెంకన్న(55)తో కలిసి ఏడాది క్రితం నడకుదురు గ్రామానికి వలస వచ్చి అద్దె ఇంట్లో నివసిస్తున్నారు. రాంబాబు తూరంగి సమీపంలోని ఓ దాబాలో పనిచేస్తుండగా, తండ్రి వెంకన్న కాకినాడలో సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్నాడు. కోడలిపై అనుమానం పెంచుకున్న వెంకన్న పలుమార్లు ఆమెతో గొడవపడ్డాడు. ఈ క్రమంలో శుక్రవారం రాత్రి 8గంటల సమయంలో విద్యుత్తు సరఫరా లేని సమయంలో కోడలు ఇంట్లో లేకపోవడంతో మరింత అనుమానం పెంచుకున్నాడు. ఆమెను హతమార్చేందుకు కొబ్బరి బొండాలు నరికే కత్తిని కొనుగోలు చేసి ఇంట్లో దాచాడు. శనివారం ఉదయం రాంబాబు పనికి వెళ్లడం, పిల్లలు పాఠశాలకు వెళ్లడం చూసి ఇదే అదనుగా భావించిన నిందితుడు మధ్యాహ్నం 12.30గంటల సమయంలో కోడలు దుర్గ వంట చేస్తుండగా ఇంట్లో దాచిన కత్తితో ఒక్కసారిగా ఆమెపై దాడి చేశాడు. దీంతో ఆమె కుడి చేయి మోచేయి వరకూ తెగిపడగా, ఎడమ కాలిపై విచక్షణ రహితంగా నరికాడు. ఆమె ప్రాణభయంతో పెద్దగా కేకలు వేయడంతో భయాందోళనకు గురైన నిందితుడు ఇంటి బయటకు వచ్చి తలుపుకు గడిపెట్టి అనంతరం కత్తితో పీక కోసుకున్నాడు. ఇదే సమయంలో స్థానికులు వచ్చి 108లో ఇద్దరినీ కాకినాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కాకినాడ గ్రామీణ సీఐ వల్లభనేని పవన్‌కిషోర్ సిబ్బందితో కలిసి కాకినాడలో చికిత్స పొందుతున్న బాధితురాలిని పరామర్శించి కుటుంబ సభ్యుల నుంచి వివరాలు సేకరించారు. దుర్గతో పాటు నిందితుడు వెంకన్న పరిస్థితి విషమంగా ఉందని, హత్యాయత్నం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.



పీక కోసుకొన్న వెంకన్న



చికిత్స పొందుతున్న దుర్గ

పాఠశాల నుంచి పారిపోయి..

రాత్రిపూట విద్యార్థినులు బిక్కుబిక్కు



వై.రామవరంలో దాలిపాడు ఆశ్రమ పాఠశాల విద్యార్థినులు

వై.రామవరం, న్యూస్‌టుడే: ఇంటికి వెళ్లిపోవాలని నిర్ణయించుకుని ఆశ్రమ పాఠశాల నుంచి రాత్రిపూట బయటపడిన ఇద్దరు విద్యార్థులు వై.రామవరం చేరుకుని దిక్కుతోచని పరిస్థితిలో ఉండగా స్థానికులు గమనించి ఆశ్రయం కల్పించిన ఘటన శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది. దాలిపాడు గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న జంగాలతోటకు చెందిన కొండ్ల సంగీత(ఆరో తరగతి), చింతాడకు చెందిన అసీనా (మూడో తరగతి) శుక్రవారం రాత్రి పాఠశాల నుంచి తప్పించుకొని వై.రామవరం చేరుకున్నారు. అక్కడి నుంచి కాలినడకన ఇంటికి వెళ్లే వీలులేకపోవడంతో రోడ్డుపై నిరీక్షిస్తుండగా.. ఓ మహిళ తన ఇంటికి తీసుకువెళ్లి ఆశ్రయం ఇచ్చారు. ఉదయం ఎంఈవో ప్రసాద్‌బాబుకు ఈ సమాచారం చేరవేయగా ఆయన పాఠశాల సిబ్బందికి వారిని అప్పగించారు.

గుర్తించని పాఠశాల సిబ్బంది

శుక్రవారం రాత్రి నుంచి పాఠశాలలో విద్యార్థులు లేకపోయినా సంబంధిత సిబ్బంది గుర్తించకపోవడం గమనార్హం. దాలిపాడు నుంచి వై.రామవరం 15 కిలోమీటర్లు. శుక్రవారం రాత్రి బయటకు వచ్చిన విద్యార్థినులు తొలుత చొటుదిబ్బలు, అక్కడి నుంచి వై.రామవరం ప్రైవేటు వాహనాల్లో చేరుకున్నారు. సంగీత సొంతూరు జంగాలపేట వెళ్లేందుకు వాహన సదుపాయం లేకపోవడం, రాత్రికావడంతో నడిచి వెళ్లేందుకు వీలులేకపోవడంతో బిక్కుబిక్కుమంటూ రహదారిపై ఉండిపోయారు.

ఏమైనా జరిగితే బాధ్యత ఎవరిది..?

వర్షాకాలం కావడంతో మన్యంలో వాగులూవంకలూ పొంగి ప్రవహిస్తున్నాయి. నడిచి వెళ్లే సమయంలో ఎక్కడైనా ప్రమాదానికి గురైతే ఎవరు బాధ్యత వహిస్తారని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు.



జలతరంగిణి వద్ద ప్రధాన రహదారిపైకి ఒంగిపోయిన చెట్టు

పర్యాటక ప్రాంతం..

పొంచి ఉన్న ప్రమాదం

మారేడుమిల్లి, న్యూస్‌టుడే: మారేడుమిల్లి నుంచి భద్రాచలం వెళ్లే ప్రధాన రహదారిలో జలతరంగిణి జలపాతం ప్రమాదం పొంచి ఉంది. జలతరంగిణి జలపాతం ప్రధాన ద్వారం పక్కనే ఉన్న పెద్ద చెట్టు ప్రమాదకరంగా ప్రధాన రహదారిపైకి వాలిపోయింది. వర్షాలకు కూలిపోయే ప్రమాదం ఉందని వాహనదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇదే ప్రాంతంలో పర్యాటకులు ఎక్కువగా వాహనాలు నిలుపుతుంటారు. అంతర్రాష్ట్ర ప్రధాన రహదారి కావడంతో నిత్యం వాహనాల రాకపోకలతో రద్దీగా ఉంటుంది. సంబంధిత ప్రభుత్వ శాఖల అధికారులు స్పందించి ఆ చెట్టును తొలగించాలని పలువురు కోరుతున్నారు.

దివ్యాంగులు అన్ని రంగాల్లో రాణించాలి

విశాఖపట్నం(ఉక్కునగరం), న్యూస్‌టుడే: దివ్యాంగ క్రీడాకారులు అన్ని రంగాల్లో రాణించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని సౌత్ ఏసీపీ జె.రామ్మోహన్‌రావు పిలుపునిచ్చారు. ఉక్కు స్టేడియంలో మూడు రోజులుగా జరుగుతున్న నార్త్ జోన్ దివ్యాంగుల క్రికెట్ పోటీల ముగింపు సందర్భంగా శనివారం ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని, ఓటమి ఎదురైందని నిరుత్సాహం చెందకుండా మళ్లీ ప్రయత్నించాలన్నారు. అందుబాటులో ఉన్న వనరులు సద్వినియోగం చేసుకుంటూ దివ్యాంగులు ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని పిలుపునిచ్చారు. శనివారం జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో విశాఖ, తూర్పుగోదావరి జట్లు తలపడ్డాయి. విశాఖ జట్టు నిర్ణీత 15 ఓవర్లలో 184 పరుగులు చేయగా అనంతరం బ్యాటింగ్‌కు దిగిన తూర్పుగోదావరి ఆరు వికెట్ల నష్టానికి 121 పరుగులు చేసింది. దీంతో విశాఖ జట్టు విజయం సాధించి మొదటి స్థానం సంపాదించగా.. తూర్పుగోదావరి ద్వితీయ స్థానంలో నిలిచింది. మ్యాన్ ఆఫ్ ది టోర్నమెంట్‌గా కె.హుసేన్ రాజా(తూర్పుగోదావరి) నిలిచారు. విజేతలకు సౌత్ ఏసీపీ జె.రామ్మోహన్‌రావు, ఉక్కు క్రీడ విభాగం అధికారి ఎం.ఎస్.కుమార్, అధికారుల సంఘం ప్రధాన కార్యదర్శి కె.ఎస్.ఎస్.చంద్రరావు బహుమతులు అందజేశారు. నార్త్‌జోన్ దివ్యాంగుల క్రికెట్ సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎస్.మధుసూదన్ నాయక్, గాజువాక పోలీసు అధికారులు ఎన్.సాయి, పైడపు నాయుడు, ఉక్కు క్రీడ విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.



ద్వితీయ స్థానంలో నిలిచిన తూర్పుగోదావరి జట్టు